APTEL/26/A4813



# శ్రీ వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

కొత్త ఆలోచన.. కొత్త వార్త




సంపుటి : 01 సంచిక :59 ఎడిటర్.: కూరేటి సతీష్ పేజిలు : 08, వెల రూ. 2రూ/ ఆదివారం - 06 - సెప్టెంబర్ - 2026

Published From : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## ఇచ్ఛాపురం ఇక 'గేట్‌వే ఆఫ్ ఏపీ'..

### అభివృద్ధిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన

- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు
- సమీపంలోని మూలపేట పోర్టుకు అనుబంధంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి
- ఇచ్ఛాపురం, పలాస ప్రాంతాల్లో రోడ్లు, ఆర్వోబీల నిర్మాణంతో మౌలిక సదుపాయాల కల్పన
- ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేస్తామని హామీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రవేశ ద్వారంగా (గేట్‌వే ఆఫ్ ఆంధ్రప్రదేశ్) పేరొందిన శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ప్రాంతాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపైమిగతా 2 లో

## ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసుల్లో వేగంగా విచారణ

### ఎస్సీ, ఎస్టీల ఆర్థిక సాధికారతకు సమగ్ర కార్యాచరణ



చంద్రబాబు

- పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- ఎస్సీ, ఎస్టీ హైపవర్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి

అమరావతి,: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి విచారణ వేగంగా జరిపి నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా కోర్టుల్లో పరిష్కరించేలా మిగతా 2 లో




### ఇక రాజకీయాల నుంచి తప్పుకుంటా.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను: అయ్యన్నపాత్రుడు

- రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్టు అయ్యన్న ప్రకటన
- వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నానని వెల్లడి
- ఈ మూడేళ్ల కాలంలో తన నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తానన్న అయ్యన్న

### టీచర్ స్థానాన్ని మరో టీచర్ తోనే భర్తీ చేయగలం: సీఎం చంద్రబాబు




- విజయవాడలో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరు
- సీఎంగా మెగా డీఎస్సీపైనే తొలి సంతకం చేశానని వెల్లడి
- టెక్నాలజీ పెరిగినా గురువు స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని స్పష్టం
- చిన్నప్పుడు టీచర్ చేతిలో దెబ్బలు తిన్న విషయాన్ని గుర్తుచేసుకున్న సీఎం
- తల్లిదండ్రుల తర్వాత విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దేది గురువేనని వ్యాఖ్య




### బ్యాంకుల్లో భారీగా నగదు.. ఆర్‌బీఐ కీలక నిర్ణయం

- రూ.7 లక్షల కోట్లను వెనక్కి తీసుకోనున్న ఆర్‌బీఐ
- 30 రోజుల రివర్స్ రెపో వేలం నిర్వహణ
- బ్యాంకింగ్ వ్యవస్థలో రూ.10.5 లక్షల కోట్ల మిగులు
- ఎన్నారైల నుంచి భారీగా డాలర్ డిపాజిట్లు

## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

### కేసీఆర్ వైఖరికి నిరసనగా 6న ఇందిరా పార్క్ వద్ద కాంగ్రెస్ మహా ధర్నా

- వెయ్యి రోజులుగా సభకు రాకుండా జీతం తీసుకుంటున్నారని ఆరోపణ
- ధర్నాలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనను వివరిస్తామన్న మంత్రులు
- సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలు నిర్వర్తించని వ్యక్తి ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. మిగతా 2 లో

## రెండేళ్లలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం

### పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్



- విద్యాశాఖలో కీలక మార్పులు.. టీచర్ల సమస్యలపై సీఎం రేవంత్ హామీ
- బదిలీలపై జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామన్న సీఎం
- సాంకేతిక విద్యకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్న రేవంత్
- పాలిటెక్నిక్ విధానంలో మార్పులు లేవని స్పష్టీకరణ

హైదరాబాద్: రెండు సంవత్సరాలపాటు సహకరించి వెసులుబాటు కల్పిస్తే పీఆర్సీ, ఇంక్రిమెంట్ల వంటి ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చారు. నిరుపేదల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టిన ఈ దశలో తెలంగాణ విద్యా వ్యవస్థను భారతదేశానికి ఒక దిక్సూచిలా నిలబెట్టడానికి ఉపాధ్యాయులంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కొడంగల్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో మిగతా 2 లో




### లక్కీ లాటరీ సీఎం రేవంత్‌ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి: కేటీఆర్

- రేవంత్ ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అన్న కేటీఆర్
- 420 మోసాలకు గాను రేవంత్ 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్
- మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని ఆరోపణ

### ముదురుతున్న యుద్ధ మేఘాలు: సౌదీ అరేబియాకు 5 బిలియన్ డాలర్ల ఆయుధాల విక్రయానికి అమెరికా గ్రీన్ సిగ్నల్




- ఇరాన్, హూతీ రెబెల్స్ నుంచి సౌదీకి నిరంతరం ఎదురవుతున్న దాడులు
- ఆయుధాల విక్రయంపై కాంగ్రెస్ కు ఇప్పటికే సమాచారమిచ్చిన ట్రంప్ ప్రభుత్వం

## సమస్యలు గాలికొదిలేసి దేనికి ఈ సంబరాలు?

- రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం
- వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- సమస్యలను గాలికొదిలేసి వేడుకలు జరుపుకుంటున్నారంటూ హరీశ్ విమర్శ
- ప్రభుత్వం కుంభకోణాలమయం అయిందని ఆరోపణ



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన వేడుకలను జరుపుకోవడంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. మిగతా 2 లో




### గ్లోబల్ లీడర్లలో మోదీ అత్యంత స్ఫూర్తిదాయకం

## బెల్జియం ప్రధాని ప్రశంసల వర్షం

- మోదీ తెలివైన నాయకుడన్న బార్ట్ డె వెవర్
- మోదీతో భేటీ కావడం తనకు లభించిన గౌరవమని వ్యాఖ్య
- విశ్వవేదికపై భారత్ పాత్ర కీలకంగా మారిందన్న బెల్జియం ప్రధాని

ఢిల్లీ: ప్రపంచ రాజకీయాల్లో తీవ్ర అస్థిరత, భౌగోళిక ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో భారత ప్రధాని మోదీ అనుసరిస్తున్న దౌత్య విధానాలు, నాయకత్వ పటిమపై

## దివ్యాంగ మహిళపై లైంగిక దాడి యత్నం..
# తరిమి కొట్టిన వీధి కుక్కలు!



చెన్నై: తమిళనాడులోని కోయంబత్తూర్‌లో దిగ్భ్రాంతికర సంఘటన చోటు చేసుకుంది. మానసిక వికలాంగురాలైన మహిళను లైంగిక దాడి నుంచి వీధి కుక్కలు కాపాడిన వైనం నెట్టింట వైరల్‌గా మారింది. తమిళనాడులోని కోయంబత్తూరులో గురువారం తెల్లవారు జామున ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. నివేదికల ప్రకారం, రోడ్డు పక్కన నిద్రిస్తున్న మానసిక దివ్యాంగురాలైన మహిళపై ఓ యువకుడు లైంగిక దాడికి యత్నించాడు. తుడియలూర్ ప్రాంతంలోని జాతీయ రహదారిపై ఉన్న రైల్వే వంతెన కింద ఈ ఘటన జరిగింది. నిందితుడు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తూ, రోడ్డు పక్కన పడి ఉన్న ఆ మహిళను గమనించాడు. చుట్టుపక్కల ఎవరూ లేరని నిర్ధారించు కున్నాక, అతను ఆమెపై దాడికి యత్నించాడు. మానసిక వైకల్యంతో వీధుల్లో నివసించే ఆ మహిళ భయపడి, సహాయం కోసం కేకలు వేసింది. అయితే ఎవరూ రాలేదు. నిందితుడు ఆమెపై దాడిచేస్తున్నపుడు ఆమె ప్రతిఘటించడానికి ప్రయత్నించింది. కానీ చుట్టుపక్కల ఎవరూ లేరనేధైర్యంతో అతను తన పట్టువీడలేదు. అయితే, రోడ్డుపై ఉన్న రెండు వీధి కుక్కలు ఈ విషయాన్ని గమనించి గట్టిగా అరవడం ప్రారంభిచాయి. మొరుగుతూనే అతని పైకి లంఘించాయి. అయినా ఆమెను వదలకపోవడంతో, కుక్కలు అతనిపై ఎటాక్ చేసి మరీ అక్కడి నుంచి తరిమికొట్టాయి. ఈ దాడికి సంబంధించిన జజుఎ దృశ్యాలు బయటకు రావడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత, లైంగిక దాడికి ప్రయత్నించిన ఆరోపణపై పోలీసులు భూపతి అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఘటన జరిగిన సమయంలో అతను మద్యం మత్తులో ఉన్నాడని పోలీసులు తెలిపారు. మరోవైపు నిస్సహాయురాలైన మహిళను కాపాడిన ఈ వీడియో చూసిన నెటిజన్లు వీధికుక్కల విశ్వాసాన్ని కొనియాడు తున్నారు.

## టీఎంసీ కార్యాలయంపై దుండగుల దాడి: అభిషేక్ బెనర్జీ



కోల్‌కతా: బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని కామాక్ స్ట్రీట్‌లో ఉన్న టీఎంసీ కార్యాలయంపై దుండగులు దాడి చేశారని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. ఈ ఘటన వెనుక బీజేపీ హస్తముందన్నారు. 'విధ్వంసం, హింస, అరాచకం.. బీజేపీ కార్యకర్తలకు చట్టం, న్యాయవ్యవస్థ అంటే లెక్కలేనట్లుగా కనిపిస్తోంది' అని అభిషేక్ వ్యాఖ్యానించారు. నెల రోజుల వ్యవధిలోనే బీజేపీ గూండాలు కోల్‌కతాలోని అమ్తాలా, కామాక్ స్ట్రీట్ పార్టీ కార్యాలయాలను నాశనం చేశారన్నారు. కోల్‌కతా పోలీసులు తమ ఫోన్‌కాల్స్‌కు, ఈమెయిల్స్‌కు దాడి జరిగిన రెండు గంటల వరకు స్పందించలేదని అభిషేక్ ఆరోపించారు. గురువారం వేకువజామున 4.30 గంటల వేళ దుండగులు మాస్కులు, హెల్మెట్లు ధరించి కార్యాలయంలోకి జొరబడ్డారని, సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేసి, లోపలున్న ఫర్నిచర్, కంప్యూటర్లను ధ్వంసం చేశారన్నారు. సిబ్బంది వద్ద సెల్‌ఫోన్లు, లోపలున్న టీవీలను ఎత్తుకుపోయారని చెప్పారు. ఇందుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీలను ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అభిషేక్ ఆరోపణలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సామిక్ భట్టాచార్య కొట్టిపారేశారు. తాము ప్రతీకార రాజకీయాలకు పాల్పడబోమని, పార్టీ కార్యాలయాలపై దాడులకు మద్దతివ్వబోమని స్పష్టం చేశారు. ఈ విధ్వంసంతో బీజేపీ కార్యకర్తలకు ఎటువంటి సంబంధం లేదని ఆయన అన్నారు. కాగా, టీఎంసీ కార్యాలయంపై దాడి ఘటనకు సంబంధించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు వీరు టీఎంసీలోనే ఉన్నట్లు తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని చెప్పారు.

### బీజేపీ నేతల ఇళ్ల వద్ద ధర్నాలు చేస్తాం: మమతా బెనర్జీ

కామాక్ స్ట్రీట్ టీఎంపీ కార్యాలయంపై దాడిని మాజీ సీఎం మమతా బెనర్జీ ఖండించారు. టీఎంసీ నేతలు, కార్యాలయాలపై ఇదే విధంగా దాడులు కొనసాగిన పక్షంలో తాము ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఢిల్లీలోని బీజేపీ నేతల నివాసాల ఎదుట ధర్నాకు దిగుతామని ఆమె హెచ్చరించారు. కామాక్ స్ట్రీట్ కార్యాలయంలోని పరికరాలు, పత్రాలను బీజేపీ మనుషులు ఎత్తుకుపోయారన్నారు. ఇదంతా కోల్‌కతా పోలీసులకు తెలిసే జరిగిందన్నారు. బీజేపీ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగుజారుతున్నాయనేందుకు ఈ ఘటనే ఓ ఉదాహరణ అని చెప్పారు. బెంగాల్‌లో బీజేపీ అరాచకత్వానికి తెరతీసిందని మమత విమర్శించారు.

## 'ఒక్కొక్కటిగా బయటపడుతున్న లోకేష్ బండారం'



తాడేపల్లి: కూటమి ప్రభుత్వ హయాంలో చేపట్టింది మెగా డీఎస్సీ కాదని, యువగళం డీఎస్సీ అంటూ మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం చేసిన పాపాలను ఎల్లకాలం దాచిపెట్టలేరని, రోజుకో నిజం బయటపడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో వెలుగులోకి వస్తున్న డీఎస్సీ అక్రమాలపై శుక్రవారం తాడేపల్లి వైఎస్సార్‌సీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్న తమ అనుచరులకు, కార్యకర్తలకే స్పోర్ట్స్ కోటా పేరిట అక్రమంగా ఉపాధ్యాయ ఉద్యోగాలు కట్టబెట్టారు. కనీసం టెట్ అర్హత సాధించని వారికి, తక్కువ మార్కులు వచ్చిన వారికి కూడా ఉద్యోగాలు ఎలా కట్టబెట్టారో మంత్రి లోకేష్ సమాధానం చెప్పాలి. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నిబంధనను కఠినంగా వర్తింపజేస్తూ, తమ యువగళం టీచర్లకు మాత్రం ఎలాంటి అర్హతలూ లేకపోయినా మినహాయింపు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కర్నూలు జిల్లాలో ప్రారంభమైన ఈ అక్రమాల డొంక ఇప్పుడు రాష్ట్రంలోని మిగతా జిల్లాలకూ విస్తరిస్తోంది. కౌతాళం మండలంలోనే ఏకంగా 24 మంది, ఒకే చోట ఐదుగురు స్పోర్ట్స్ కోటా టీచర్లు పనిచేస్తున్నారు. రాష్ట్రంలో ఆదరణ లేని జూడో ఆట పేరుతో నకిలీ సర్టిఫికేట్లు సృష్టించి దాదాపు 30 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. అలాగే చిత్తూరు జిల్లాలో కేవలం 79 మార్కులు వచ్చిన వారికి, తూర్పు గోదావరి జిల్లాలో అసలు అర్హతే లేని వారికి నియామకాలు చేపట్టారు. ఇటువంటి ఉపాధ్యాయులు రేపటి తరం పిల్లలకు ఏం పాఠాలు చెబుతారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) పూర్తిగా అవినీతి అడ్డాగా మారింది. క్రీడా సర్టిఫికేట్లను కనీసం వెరిఫికేషన్ చేయకుండా నియామకాలు ఎలా పూర్తి చేస్తారని పేర్ని నాని మండిపడ్డారు. చంద్రబాబు, లోకేష్‌లకు ధైర్యముంటే స్పోర్ట్స్ కోటా కింద ఎంపికైన టీచర్ల జాబితాను, వారి సర్టిఫికేట్లను వెంటనే బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు. మెగా డీఎస్సీలో జరిగిన ఈ భారీ కుంభకోణంపై ప్రభుత్వం తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని, ఈ అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే ప్రభుత్వం మరో డీఎస్సీ అంటూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కొండా సురేఖ బర్తరఫ్‌పై
## టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు




న్యూఢిల్లీ: కొండా సురేఖ బర్తరఫ్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఆయన ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కొండా సురేఖ తన కూతురు కొండా సుష్మిత చేసిన వ్యాఖ్యలను వెంటనే ఖండించి ఉండాల్సింది. అలా ఖండించకపోవడం వల్లే ఈ అంశాన్ని ఏఐసీసీ చాలా సీరియస్‌గా తీసుకుంది. కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగాలని తాము బలంగా కోరుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎవరినీ బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరం గానీ, పరిస్థితి గానీ లేదని మహేష్ గౌడ్ తేల్చిచెప్పారు.

# గాల్లోనే ఆహుతి చేస్తుంది

**శత్రువుల డ్రోన్లను గాల్లోనే గుర్తించి వేటాడే డ్రోన్**
**'ఆహుతి మార్క్--2'డ్రోన్‌ను ఆవిష్కరించిన హైదరాబాద్ స్టార్టప్**
**దక్షిణ ఆసియాలోనే అత్యధిక వేగ పరిమితి నమోదు**
**మొదటి తరం 'ఆహుతి'డ్రోన్ అందుకున్నది 300కి.మీ వేగమే**
**దీని వేగం గంటకు 498కి.మీ..**
**సరిహద్దు రక్షణలో సరికొత్త విప్లవం...**
**ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం**
**బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్‌లో రూపకల్పన**



భారత రక్షణ రంగ సాంకేతికతలో హైదరాబాద్ స్టార్టప్ సరికొత్త చరిత్ర లిఖించింది. శత్రువుల డ్రోన్ దాడులను గగనతలంలోనే అత్యంత వేగంగా తిప్పికొట్టే 'ఆహుతి మార్క్--2' ఎలక్ట్రిక్ మల్టీరోటర్ డ్రోన్ ఇంటర్‌సెప్టర్‌ను అపోలియాన్ డైనమిక్స్(డిఫెన్స్ స్టార్టప్ కంపెనీ)తయారు చేసింది. ఈ డ్రోన్ గంటకు 498 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని అందుకొని ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తన పేరును అధికారికంగా నమోదు చేసుకుంది. తద్వారా దక్షిణ ఆసియాలోనే అత్యధిక వేగ పరిమితిని నమోదు చేసి సరికొత్త రికార్డు సృష్టించింది. బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్‌లో ఈ స్టార్టప్ 2025లో ప్రారంభమైంది. సంస్థ వ్యవస్థాపకులు జయంత్ ఖత్రి, శౌర్య చౌదరి నేతృత్వంలో ఈ సాంకేతికత రూపుదిద్దుకుంది. అమన్ విరానీ, మానస్ విచారే, ఇషాన్ సూరిలతో కూడిన ప్రతిభావంతమైన బృందం ఈ రికార్డు స్థాయి డ్రోన్‌ను రాత్రింబగళ్లు కష్టపడి అభివృద్ధి చేసింది. ముఖ్యంగా హై--స్పీడ్ డ్రోన్ పైలట్ అయిన అమన్ విరానీ ఈ డ్రోన్ ప్రయోగాత్మక పరీక్షల్లో, అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు.

### పాత రికార్డులు బద్దలు..

గతంలో భారతదేశంలో మల్టీరోటర్ డ్రోన్ల గరిష్ట వేగం గంటకు 325 కిలోమీటర్లుగా నమోదైంది. అయితే ఆహుతి మార్క్--2 ఆ పాత రికార్డును భారీ వ్యత్యాసంతో అధిగమించింది. 2025లో రూపొందించిన మొదటి తరం 'ఆహుతి' డ్రోన్ గంటకు 300 కిలోమీటర్ల వేగాన్ని మాత్రమే అందుకోగలిగింది. కేవలం ఒకే సంవత్సరంలో ఈ బృందం పాత నమూనాను పూర్తిగా ప్రక్షాళన చేసి, సరికొత్త సాంకేతికతతో పునర్నిర్మించింది. దీనివల్ల డ్రోన్ వేగం ఏకంగా 66 శాతం పెరిగి గంటకు 498 కిలోమీటర్లకు చేరుకుంది. దక్షిణ ఆసియాలోనే ఇంతటి వేగవంతమైన మల్టీరోటర్ డ్రోన్ మరొకటి లేదని కంపెనీ చెబుతోంది. డ్రోన్ ఇంటర్‌సెప్టర్ అంటే శత్రువుల డ్రోన్లను గాల్లోనే గుర్తించి, వాటిని అడ్డుకుని, నాశనం చేసే ఒక అధునాతన రక్షణ వ్యవస్థ. సరళంగా చెప్పాలంటే డ్రోన్‌లను వేటాడే మరో డ్రోన్ లేదా మిస్సైల్ అన్నమాట.

### యుద్ధ వ్యూహాలలో మార్పులు..

ప్రస్తుత ఆధునిక యుద్ధాలలో తక్కువ ఖర్చుతో కూడిన 'షాహెద్'రకానికి చెందిన డ్రోన్ల వినియోగం విపరీతంగా పెరిగింది. ఇటువంటి చౌకబారు శత్రు డ్రోన్లను ఎదుర్కొనేందుకు లక్షల రూపాయల విలువైన ఖరీదైన క్షిపణులను ఉపయోగించడం ఆర్థికంగా భారం అవుతుంది. ఈ సమస్యకు పరిష్కారంగానే అపోలియాన్ డైనమిక్స్ ఈ అత్యాధునిక ఇంటర్‌సెప్టర్‌ను తక్కువ ఖర్చుతో అందుబాటులోకి తెచ్చింది. శత్రువుల దాడిని తిప్పికొట్టడంలో వేగమే అత్యంత కీలకమని, గంటకు 498 కిలోమీటర్ల వేగంతో తాము ఏ రకమైన వైమానిక ముప్పునైనా సమర్థవంతంగా అడ్డుకోగలమని సంస్థ వ్యవస్థాపకులు ధీమా వ్యక్తం చేశారు.

### సైన్యానికి సరఫరా..

ఈ అసాధారణ వేగాన్ని అందుకోవడానికి డ్రోన్ ఫ్రేమ్, ప్రొపల్షన్ వ్యవస్థ, మోటార్ల అమరికను సుమారు పది సార్లు పునఃసమీక్షించి మార్పులు చేశారు. ఈ డ్రోన్ ప్రయాణించే సమయంలో ఒకేసారి 400 యాంపియర్ల విద్యుత్ ప్రవాహాన్ని గ్రహిస్తుంది. ఇదే దీని వేగానికి ప్రధాన కారణం. భారత సైన్యం సహకారంతో బాబినా, గోపాల్‌పూర్ వంటి సైనిక ఫైరింగ్ కేంద్రాలలో ఈ వ్యవస్థలను విజయవంతంగా పరీక్షించారు. ఇప్పటికే ఈ సంస్థ భారత సైన్యానికి గంటకు 300 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే కామికేజ్ డ్రోన్లను సరఫరా చేసింది.

### క్రూజ్ క్షిపణి లక్ష్యంగా..

ప్రమాదకర సరిహద్దు ప్రాంతాలలో మానవ రహిత వ్యవస్థలను ఉపయోగించడం ద్వారా సైనికుల ప్రాణాలను కాపాడటమే కంపెనీ ముఖ్య ఉద్దేశం. అగ్ని క్షిపణి కార్యక్రమానికి మాజీ ప్రోగ్రామ్ డైరెక్టర్‌గా వ్యవహరించిన ప్రొఫెసర్ ఎం.రామ మనోహర బాబు ప్రస్తుతం ఈ సంస్థ సలహా మండలిలో సేవలందిస్తున్నారు. ఈ సంస్థ 2032 నాటికి వేలాది కిలోల పేలుడు పదార్థాలను మోసుకెళ్లగల భారీ పవర్ క్రూజ్ క్షిపణి ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# మన వెన్నంటి చిన్నికృష్ణుడు...



లోక కల్యాణం కోసం శ్రీహరి ధరించిన దశావతారాలలో రామావతారం తర్వాత మళ్లీ అంతటి పరిపూర్ణమైన అవతారం శ్రీ కృష్ణావతారమే. 'కృష్ణస్తు భగవాన్ స్వయం".... అని శ్రీమద్భాగవతం శ్రీ కృష్ణుడే భగవంతుడు అని చెబుతుంది. శ్రీ కృష్ణ భగవానుడి లీలల గురించి ఎన్నిసార్లు చెప్పుకున్నా.. ఎంత విన్నా భక్తుడి హృదయం పరవశిస్తూనే ఉండటం విశేషం. మన జీవితాలను, సమస్త కర్మలను దేవదేవుడు అయిన శ్రీ కృష్ణ పరమాత్మకు పునరంకితం చేయమని కృష్ణాష్టమి పర్వదినం మనకు గుర్తు చేస్తుంది. శ్రీ నందన నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష ఋతువు శ్రావణ బహుళ అష్టమి రోహిణీ నక్షత్రం నాలుగో పాదాన గురువారం నాడు అర్ధరాత్రి యదువంశంలో దేవకీ వసుదేవులకు స్వయంగా శ్రీ మహావిష్ణువే కృష్ణుని గా జన్మించాడు.

### అందరికీ అన్నీ తానే అయి....

మన పురాణాలలోను, తాత్విక గ్రంథాలలోను, జనబాహుళ్యంలోని గాథలలోను, సాహిత్యంలోను, ఆచార పూజాసంప్రదాయాలలోనూ కృష్ణుని చిలిపి బాలునిగాను, పశు వులకాపరి గాను, రాధా మనోహరునిగాను, రుక్మిణీ సత్యభామాది అష్టమహిషుల ప్రభువుగాను, గోపికల మనసు దోచుకున్నవాడిగాను, యాదవరాజుగాను, అర్జునుని సారథియైన పాండవ పక్షపాతిగాను, భగవద్గీతా ప్రబోధకునిగాను, తత్త్వోపదేశకునిగాను, దేవదేవునిగాను, చారిత్రిక రాజనీతిజ్ఞునిగానూ... ఇలా అనేక విధాలుగా శ్రీ కృష్ణుని చిత్రీకరిస్తుంటారు. అంతేకాదు, శ్రీ కృష్ణుని రూపం, వ్యక్తిత్వం, దైవత్వం గురించి ఎన్నో విధాలుగా చదువుతుంటాం. అయినా ఆ కృష్ణుని గురించి తెలుసుకోవలసిన విశేషాలెన్నో ఉంటూనే ఉంటాయి.

### వెన్న దొంగ ఎందుకయ్యాడు?

చిన్ని కృష్ణుడు చిలిపి కృష్ణునిగానూ, వెన్న దొంగగానూ పేరు పొందాడు. అలా వెన్న ముద్దల దొంగతనంలో దేవరహస్యం ఏమంటే... వెలుగుకు, విజ్ఞానానికి సంకేతమైన వెన్న, చీకటికి, అజ్ఞానానికి సంకేతమైన నల్లని కుండలలో ఉండేది, తన భక్తుల మనసులోని ఆజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞానమనే వెలుగును నింపడం కోసమే కన్నయ్య వెన్న తినేవాడని భాగవత లీలలు చెబుతున్నాయి.

**నీవే తల్లివి దండ్రివి**
**నీవే నా తోడు నీడ! నీవే సఖుడా**
**నీవే గురుడవు దైవము**
**నీవే నా పతియు గతియు! నిజముగ కృష్ణా!**

**స్మార్తులు తిథితో పండగ జరుపుకుంటే, వైష్ణవులు నక్షత్రమే ప్రధానంగా తీసుకుంటారు.**

### ఎలా జరుపుకోవాలంటే...

కృష్ణాష్టమి రోజు సూర్యోదయానికి ముందే నిద్ర లేచి, తలస్నానం చేసి శుభ్రమైన వస్త్రాలను ధరించాలి. తర్వాత ఇంటిని, పూజామందిరాన్ని శుభ్రం చేసుకోవాలి. గడపకు పసుపు, కుంకుమ, గుమ్మానికి తోరణాలు అలంకరించి పూజామందిరంలో ముగ్గులు వేయాలి. ఇక ఈ పర్వదినాన పగలంతా ఉపవాసం ఉండి భాగవత పురాణాన్ని లేదా శ్రీ కృష్ణ లీలలను పారాయణ చేస్తూ గడుపుతారు. సాయంత్రం వేళ విధి విధానాలతో శ్రీ కృష్ణుని పూజిస్తారు. అనంతరం ఈ మాసంలో లభించే పళ్ళు, శొంఠి, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడలను నైవేద్యం పెడతారు. రాత్రి కాగానే ఊయలలు కట్టి అందులో శ్రీ కృష్ణ విగ్రహాల్ని పవళింపజేసి ఊపుతూ పాటలు, కీర్తనలు పాడతారు. వీధుల్లో ఉట్లు కట్టి పోటీపడి వాటిని కొడతారు. అందుకే ఈ పండుగని 'ఉట్ల పండుగ' లేదా 'ఉట్ల తిరునాళ్ళు' అనీ పిలుస్తారు.

### వేణుమాధవుడు...

కృష్ణుడు వేణువును విడిచి పెట్టి క్షణం కూడా ఉండలేదు. వేణువు, మాధవుల అనుబంధం ఎంత గొప్పదంటే... చివరకు గోపికలు కూడా వేణువును చూసి అసూయపొందారు. కృష్ణుడు తమ కన్నా వేణువునే ఎక్కువగా ఆదరిస్తున్నాడని అలిగారు. చివరికి అందరూ కలిసి నువ్వంటే కృష్ణుడికి ఎందుకంత ఇష్టమని వేణువుని అడిగితే.. 'నన్ను నేను గోపయ్యకు అర్పించుకున్నాను. నాలో ఏమీ లేదు. అంతా డొల్ల' అని చెప్పిందట వేణువు. నిజమే కదా! వేణువు అంటే, పరిపూర్ణతకు చిహ్నం. తన మనసులో ఏ మాలిన్యమూ, భావమూ, వికారమూ లేదు. తన సర్వస్వాన్నీ పరమాత్మకు అర్పించుకుంది. నేను, నాది అనే భావాలు వేణువుకు లేవు. ఏది తనదో అదే పరమాత్మకు ఇచ్చేసింది. ఇప్పుడిక వేణువు, మాధవుడు ఇద్దరు కాదు... వేణుమాధవుడు మాత్రమే.

# చేతులు కాలాక.. ఆకులు పట్టుకుంటున్న నేపాల్!




హిమాలయాల కొండల్లో.. సునామీ విరుచుకుపడిన వరద నేపాల్‌ను కోలుకోలేని దెబ్బతీసింది. మంచు, మట్టి, రాళ్లతో ఉప్పొంగిన వరద ప్రవాహం గ్రామాలను, రహదారులను, వంతెనలను మింగేసింది. వెయ్యిమందికిపైగా ప్రాణాలు కోల్పోగా.. వారం గడిచినా కూడా వేలాది మంది ఆచూకీ ఇంకా తెలియడం లేదు. ఇంతటి విపత్తు తర్వాత ఇప్పుడు నేపాల్ కళ్లు తెరిచింది. మరోసారి ఇలాంటి ముప్పు ఎదురైతే కనీసం కొన్ని నిమిషాల ముందైనా ప్రజలను అప్రమత్తం చేయాలని చర్యలు మొదలుపెట్టింది. ఆగష్టు 26న సంభవించిన ఆకస్మిక వరదలపై చైనా తమకు ముందస్తు సమాచారం ఇవ్వలేదనేది నేపాల్ ప్రధాన ఆరోపణ. అయితే తాము సకాలంలోనే స్పందించామని చైనా ఆ ఆరోపణల్ని తోసిపుచ్చింది. ఈ తరుణంలో రసువా జిల్లాలో ఎక్కడైతే వరద ముంచెత్తిందో.. అక్కడే కొత్తగా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నేపాల్ నిర్ణయించింది. చైనా సరిహద్దుకు సమీపంలోని టిమురే ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటం, నదుల ఉధృతి వంటి ప్రమాదాలను ముందుగానే గుర్తించేందుకు సీస్మిక్ సెన్సర్లు, కెమెరాలు ఏర్పాటు చేయనుంది. వీటితో పాటు ఉపగ్రహ ఆధారిత వీఎస్ఏటీ (ఖూౠ) కమ్యూనికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురానుంది.

### పాత వ్యవస్థ ఏమైంది?

ఇక్కడే అసలు వైఫల్యం బయటపడుతోంది. గతంలోనూ ఆ ప్రాంతంలో వరదలు, నదీ ప్రవాహాన్ని పర్యవేక్షించే వ్యవస్థ ఉంది. అయితే ఆగస్టు 26న సంభవించిన భారీ వరదలో పలు పర్యవేక్షణ కేంద్రాలు, గేజ్‌లు కొట్టుకుపోయాయి. చైనా సరిహద్దుకు సమీపంలోని కనీసం నాలుగు గేజింగ్ స్టేషన్లు దెబ్బతిన్నాయి. దీంతో ప్రమాదాన్ని గుర్తించి సకాలంలో సమాచారం అందించడంలో వ్యవస్థ విఫలమైంది.

### మొబైల్ నెట్‌వర్క్ పోయినా..

కొత్త వ్యవస్థలో వీఎస్ఏటీని కీలకంగా ఉపయోగించనున్నారు. భారీ విపత్తుల సమయంలో మొబైల్ నెట్‌వర్క్‌లు, ఇతర కమ్యూనికేషన్ వ్యవస్థలు పనిచేయకపోయినా.. ఉపగ్రహం ద్వారా పర్యవేక్షణ కేంద్రాలు అధికారులతో అనుసంధానంలో ఉండేలా దీన్ని ఏర్పాటు చేయనున్నారు. నదీ ప్రవాహం పెరుగుతున్నట్లు గుర్తిస్తే.. ఆ సమాచారాన్ని అధికారులకు చేరవేసి, ప్రజలకు ఎస్ఎంఎస్ హెచ్చరికలు పంపేలా వ్యవస్థను రూపొందించనున్నారు.

### ఇంకా 4 వేల మంది మిస్సింగ్

ఆగస్టు 26న నేపాల్–చైనా సరిహద్దు ప్రాంతంలో సంభవించిన భారీ వరదకు నేపాల్ తీవ్రంగా నష్టపోయింది. రెండు దేశాల్లో కలిపి కనీసం 1,114 మంది మరణించగా.. దాదాపు 4 వేల మంది గల్లంతయ్యారు. వీరిలో అత్యధిక మరణాలు నేపాల్‌లోనే నమోదయ్యాయి.

### 41 నిమిషాల ఆలస్యం.. ప్రాణాల మీదకు

ఈ విపత్తులో హెచ్చరిక వ్యవస్థ వైఫల్యం ఎంత తీవ్రంగా ఉందో ఒక అంశం స్పష్టం చేస్తోంది. వరదకు దారితీసిన మంచు, రాళ్ల విరిగిపాటు ఉదయం సంభవించినప్పటికీ.. అధికారిక హెచ్చరిక ప్రజలకు చేరేసరికి దాదాపు 41 నిమిషాలు గడిచిపోయాయి. ఇలాంటి కొండ ప్రాంతాల్లో 10--15 నిమిషాల ముందస్తు సమాచారం కూడా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు కీలకంగా మారుతుంది.

### చైనాతో మరింత డేటా షేరింగ్

ఇకపై చైనాతోనూ విపత్తు సమాచారాన్ని మరింత వేగంగా పంచుకునే దిశగా నేపాల్ అడుగులు వేస్తోంది. హిమనదుల కదలికలు, నీటి మట్టాలు, సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పడే ప్రమాదకర పరిస్థితులపై రియల్‌టైమ్ సమాచారాన్ని పొందేందుకు సహకారం పెంచుకోవాలని భావిస్తోంది. ఇప్పటికే చైనా ఉపగ్రహ చిత్రాలు, నీటి మట్టం--ప్రవాహ సమాచారం, ఎగువ ప్రాంతాల్లో ఏర్పడిన ప్రమాదాలపై వివరాలను పంచుకున్నట్లు సమాచారం.

### కొన్ని నిమిషాలైనా.. ప్రాణాలు కాపాడొచ్చు!

కొత్త వ్యవస్థ వల్ల భారీ విపత్తును పూర్తిగా అడ్డుకోవడం సాధ్యం కాకపోవచ్చు. కానీ ప్రమాదాన్ని కొన్ని నిమిషాల ముందే గుర్తించి హెచ్చరికలు పంపగలిగితే.. ప్రజలను, సరిహద్దు సిబ్బందిని, సహాయక బృందాలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అవకాశం ఉంటుంది. అందుకే ఈసారి జరిగిన ఘోర వైఫల్యం తర్వాత నేపాల్ హడావుడిగా పాత వ్యవస్థ స్థానంలో కొత్త సాంకేతిక వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.. వందల సంఖ్యలో ప్రాణాలు పోయాయి. ఇప్పుడు మాత్రం మరో విపత్తు వచ్చినప్పుడు హెచ్చరించేందుకు ఏర్పాట్లు మొదలయ్యాయి. అందుకే 'చేతులు కాలాక.. ఆకులు పట్టుకుంటున్న నేపాల్' అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# నారాయణ ప్రైమ్ స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

## గురువులను సన్మానించిన పిల్లల తల్లిదండ్రులు....




సెప్టెంబర్..5 ఆస్పరి:ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణ ప్రైమ్ స్కూల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కమ్మర నరేష్ మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థుల్లో విజ్ఞానం, క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి వంటి సద్గుణాలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త, విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 5న ఉపాధ్యాయుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటో కి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు .విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేసి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులను సత్కరించి, వారి సేవలను కొనియాడారు. "ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి జీవితాన్నే కాదు... ఒక తరాన్ని తీర్చిదిద్దగలడు" అని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఖలీద్ ఉపాధ్యాయులు దీప్తి ఈశ్వర్ నీలకంఠ సతీష్ కుమార్ రామకృష్ణ నరసింహులు అశ్విని పద్మావతి ఆసియా త్రివేణి రుబిన మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

## :- పత్తికొండ ఆర్డీఓ కార్యాలయం ఎదుట రెవెన్యూ అధికారులు, సిబ్బంది నిరసన



పత్తికొండ, సెప్టెంబర్ 5: న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ రెవెన్యూ అధికారులు, సిబ్బంది శుక్రవారం పత్తికొండ ఆర్డీఓ కార్యాలయం ఎదుట రెవెన్యూ అధికారులు, సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ ఎస్ ఏ యూనియన్ పత్తికొండ డివిజన్ అధ్యక్షులు కే రామేశ్వరరెడ్డి కార్యదర్శి సుదర్శన్ మాట్లాడుతూ .. రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు తగిన పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులపై పని భారం పెరుగుతున్న నేపథ్యంలో అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల సమస్యలపై చర్చలు జరిపి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. ఉద్యోగులపై పని భారం పెరుగుతున్న నేపథ్యంలో అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల సమస్యలపై చర్చలు జరిపి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి వర్గా విరేష్ విఆర్ఓ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేంద్ర, బాలరాజు నాయక్, శ్రీదేవి ప్రశాంత్, సహాయ సర్వేలు, కార్యాలయ సభార్డినేటర్లు నాగరాజు, అశోక్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# తీర ప్రాంతంలోని రైతాంగాన్ని ఆదుకోవాలి

## వైసిపి సమన్వయకర్త నాగమోహన కృష్ణ



రేపల్లె నిజాంపట్నం సెప్టెంబర్ 5 : రైతులను ఆదుకోవాలని, నియోజకవర్గంలోని నాలుగు మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ ఆధ్వర్యంలో రైతు భరోసా పాదయాత్ర నిజాంపట్నం మండలం అడవులదీవి గ్రామంలో ప్రారంభమైంది. పాదయాత్ర అడవులదీవి నుంచి ప్రారంభమైన పాదయాత్ర గరువుపాలెం, కూచినపూడి గ్రామాల మీదగా బొర్రావారిపాలెం, కేసనవారిపాలెం, అచ్యుతపురం, పెదమట్లపూడి మీదగా చినమట్లపూడికి చేరుకుంది. పాదయాత్రలో నాగమోహన్‌కృష్ణ రైతులను కలుసుకుని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సాగుభూములను పరిశీలించారు. చినమట్లపూడిలో రాత్రికి బస చేశారు. పాదయాత్రకు పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు మేరుగ చందన్‌నాగ్, వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఐటిఐ లో మిగిలిన ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరణ




బాపట్ల జిల్లా రేపల్లె సెప్టెంబర్ 5... : గూడవల్లిలోని ప్రభుత్వ టీఆర్‌సి ఐటిఐ కళాశాలలో 2026 --27 విద్యాసంవత్సరంకు మిగిలిన ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఆర్.శ్యామ్‌ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ పూర్తి వివరాలను ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రెండు సంవత్సరాల కోర్సులు మోటర్ మెకానిక్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్‌లతో పాటు ఒక సంవత్సరం కోర్సు అయిన మెకానిక్ డీజిల్ కోర్సులలో ప్రవేశాలు ఉన్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 7వతేది మధ్యాహ్నం 1 గంటలోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. పూర్తి వివరాలకు 77024 00570, 93986 50408 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# ఉపాధ్యాయులె దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులు

## - గురువులను సన్మానించిన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి




రేపల్లె టౌన్ సెప్టెంబర్ 05 .. బాపట్ల జిల్లా: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను రేపల్లె పట్టణంలోని నారాయణ పబ్లిక్ స్కూల్‌లో చైతన్య వేదిక ఆధ్వర్యంలో కొండపల్లి పార్వతి చారిటబుల్ ట్రస్ట్ తరఫున శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎనిమిది మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చైతన్య వేదిక అధ్యక్షురాలు, కొండపల్లి పార్వతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశ తొలి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. దేశ భవిష్యత్తు, జాతి నిర్మాణం తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటాయని, అందుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత పూజించదగిన వ్యక్తి ఉపాధ్యాయుడేనని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విద్య ద్వారానే భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని చెప్పారని గుర్తుచేశారు. సమాజంలో గౌరవం, మర్యాదలు, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడం విద్యతోనే సాధ్యమవుతుందని అన్నారు. అజ్ఞానం అనే అంధకారం నుంచి జ్ఞానం అనే వెలుగులోకి నడిపించేది విద్య అని, అలాంటి విద్యను బోధించే ఉపాధ్యాయులు భగవంతుడితో సమానమని విద్యార్థులకు వివరించారు. చెట్టువేర్లు చేదుగా ఉన్నప్పటికీ అది అందించే ఫలాలు తియ్యగా ఉంటాయని, అదే విధంగా విద్యాభ్యాసంలో విద్యార్థులు కష్టపడితే వారి భవిష్యత్తు బంగారు బాటగా మారుతుందని అన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తును తామే నిర్మించుకోవాలని, ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే దేశ అభివృద్ధిలో భాగస్వాములు కాగలరని సూచించారు. నేడు ఇంజనీర్లు, వైద్యులు, ప్రొఫెసర్లు, న్యాయవాదులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, శాస్త్రవేత్తలు ఉన్నత స్థానాల్లో రాణిస్తున్నారంటే చిన్ననాటి నుంచే కష్టపడి చదివి ఆ స్థాయికి చేరుకున్నారని, వారి ఎదుగుదలలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం కీలకమని తెలిపారు. పేద, ధనిక అనే తేడా లేకుండా ఒకే తరగతి గదిలో సమానత్వాన్ని బోధించే వ్యక్తి ఉపాధ్యాయుడేనని పేర్కొన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య, శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో సేవలందించిన ఇంజనీర్లు, సర్ ఆర్థర్ కాటన్ వంటి మహనీయుల కృషిని ప్రస్తావిస్తూ వారి విద్యా ప్రతిభ దేశ నిర్మాణానికి ఎంతగానో దోహదపడిందన్నారు. పోలవరం వంటి భారీ ప్రాజెక్టుల నిర్మాణంలో ఇంజనీర్ల ప్రతిభ, నైపుణ్యం కీలకమని తెలిపారు. దేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందడానికి విద్యే ప్రధాన ఆధారమన్నారు. ఇంజనీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు తమ తమ రంగాల్లో దేశ భవిష్యత్తుకు భాగస్వాములుగా నిలుస్తున్నారని అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని, నైతిక విలువలను పెంపొందించి వారి జీవితాలను తీర్చిదిద్దే కలియుగ బ్రహ్మలు ఉపాధ్యాయులేనని కొనియాడారు. 'గురుర్ బ్రహ్మ, గురుర్ విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః' అనే గురు మహత్యాన్ని గుర్తుచేశారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేను కూడా ఈ సందర్భంగా స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయులు కేవలం విద్యాబోధనకే పరిమితం కాకుండా సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, చైతన్య వేదిక ప్రతినిధులు, కొండపల్లి పార్వతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఎనిమిది మంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. రేపల్లె పట్టణంలోని మౌంట్ ఫోర్ట్ హై స్కూల్, మున్సిపల్ హై స్కూల్, ట్రిబుల్ ఎక్స్ హై స్కూల్, జాన్స్ హై స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల హై స్కూల్, అయ్యో బాలికల హై స్కూల్, పేటేరు హై స్కూల్లలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు నారాయణ హైస్కూల్ ప్రిన్సిపాల్ అంబటి సత్య ప్రసాద్, రమేష్, ఆవుల సాంబశివరావు, మునిపల్లి రాజారత్నం,ముక్కామల హరిప్రసాద్,ఎం. మోక్షానందం,గాలి సురేష్ యోగ మాస్టర్, కొల్లిపర జగన్ మోహన్ రావు, కన్నా నటరాజు. కాగిత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# లాన్ టెన్నిస్‌లో బాపట్ల సీఐ రాంబాబు సత్తా




బాపట్ల.. జిల్లా ఇన్చార్జ్, సెప్టెంబరు 5. : లాన్ టెన్నిస్‌లో బాపట్ల సీఐ రాంబాబు ప్రతిభ చాటారు. ఏపీ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్--2026లో సింగిల్స్ విభాగంలో విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకున్నారు. రాష్ట్రస్థాయిలో 20 మందికి పైగా పోలీసు అధికారులు పోటీపడిన ఈ పోటీల్లో రాంబాబు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని సాధించారు. పోలీసు విధులతో పాటు క్రీడలపైనా ఆసక్తి కనబరుస్తూ పోటీల్లో పాల్గొని విజయం సాధించడం పట్ల జిల్లా పోలీసు అధికారులు హర్షం వ్యక్తం చేశారు. విజేతగా నిలిచిన సీఐ రాంబాబును జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ అభినందించి, మెడల్‌తో సత్కరించారు. ఈ సందర్భంగా రాంబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ధర్మ రక్షణ కోసం ధర్మ రక్షాబంధన్

## జిల్లా కన్వీనర్ పొన్నపల్లి సత్యనారాయణ:-



రేపల్లె సెప్టెంబర్ 0 5 . : సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రావణ పౌర్ణమి ని పురస్కరించుకొని ఆగస్టు నెల 23వ తేదీ నుండి సెప్టెంబర్ 6 తేదీ వరకు సంవేదిత శీల గ్రామాలలో ఏరియాలలో ధర్మ రక్షా బంధం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పొన్నపల్లి తెలియజేశారు.నగరం మండలం జిల్లేపల్లి ఎస్టీ కాలనీలలో ఇంటింటి ధర్మరక్ష కంకణ ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనిద్దరం దేశానికి ధర్మానికి రక్ష అంటూ ధర్మరక్షణ కంకణాలు ధరించారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ హిందువులందరూ ధర్మరక్షణ కోసం ధర్మ రక్షా కంకణం ధరించి ధర్మరక్షణకు కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, మండల కన్వీనర్ బయ్యన వెంకటారావు ఖండ ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ,శానం సౌభాగ్యరావు,కటికల భార్గవి తదితరులు పాల్గొన్నారు

# పెనుమూడి పులిగడ్డ వద్ద రోడ్డు ప్రమాదం.. యువకుడు అక్కడికక్కడే మృతి



రేపల్లె సెప్టెంబర్ 05 : పులిగడ్డ వద్ద జాతీయ రహదారిపై టోల్గేట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రేపల్లెకు చెందిన పిక్కిణి. రాఘవేంద్ర చరణ్ (35) మృతి చెందినట్లు ఏ ఎస్ ఐ జె. శ్రీనివాసరావు తెలిపారు. రాఘవేంద్ర చరణ్ రేపల్లె వైపు నుంచి పులిగడ్డ వైపు ద్విచక్ర వాహనంపై వస్తు ఎదురుగా ఉన్న మరో యాక్టివ్ స్కూటీని ఢీ కొట్టి కుడి వైపు పడటంతో ఎదురుగా వేగంగా వచ్చిన లారీ అతని పైనుండి దూసుకు వెళ్ళింది అని, దీనితో తీవ్ర గాయాలకు గురైన రాఘవేంద్ర చరణ్ సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ చెప్పారు.

# శ్రీ భార్గవి హై స్కూల్ లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు..



బాపట్ల జిల్లా ఇన్చార్జ్ కర్లపాలెం బాపట్ల సెప్టెంబర్ 05 . ఉపాధ్యాయులను గౌరవించిన ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ జోగి శ్యామ్ కుమార్ అన్నారు. కర్లపాలెం మండల కేంద్రంలోని శ్రీ భార్గవి హై స్కూల్ నందు శనివారం జరిగిన గురుపూజోత్సవ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావుతో కలిసి పాల్గొన్నారు. ముందుగా పాఠశాల డైరెక్టర్ పేరాల వెంకట సురేష్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ఉపాధ్యాయులదే ప్రధాన పాత్ర అన్నారు. అబ్దుల్ కలాం అంబేద్కర్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి ఎంతోమంది మేధావులను తయారు చేసిన ఘనత ఉపాధ్యాయులు దేనిని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలోని 40 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు దుశ్శాలువాలు పూలమాలలతో ఘన సన్మానం చేసి పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పేరాల లక్ష్మి, ఉపాధ్యాయులు చక్రవర్తి, నవీన్ రామాంజనేయరెడ్డి, సునీత, రిజ్వానా, ప్రేమావతి, సాహితీ, లత, దివ్య, లక్ష్మీ దుర్గ ప్రసన్నలక్ష్మి, సత్య శ్రీ, నాగమ్మ స్వప్న, సౌజన్య, తేజస్విని, సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

# గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి గౌరవం పొందిన ఉపాధ్యాయుడికి ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్ గారి అభినందనలు



తుగ్గలి సెప్టెంబర్..5: గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన తుగ్గలి మండలం ఉపాధ్యాయులు శ్రీ అద్దంకి చంద్రశేఖర్ గారిని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీ కే.ఈ. శ్యామ్ కుమార్ గారు అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు అంకితభావంతో సేవలందిస్తూ రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక కావడం పత్తికొండ నియోజకవర్గానికి గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యారంగంలో ఆయన అందిస్తున్న సేవలు మరెందరో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ఎస్ ఐ కృషి




బాపట్ల జిల్లా ఇంచార్జ్ రేపల్లె భట్టిప్రోలు : మండల కేంద్రమైన భట్టిప్రోలు లో రోడ్డు ప్రమాదాల నివారణకు భట్టిప్రోలు ఎస్సై కే అమీర్ పలు చర్యలు చేపట్టారు.ఈ మేరకు శనివారం ఎస్ ఐ అమీర్ నిర్వహించిన హైవే సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా,భట్టిప్రోలు వై-జంక్షన్ సమీపంలోని హైవే ఏంటరెన్స్ వద్ద ఉన్న పొదలను తొలగించి, రహదారి వినియోగదారులకు మెరుగైన వి?సిబిలిటీ కల్పించి ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టారు. ప్రయాణికుల భద్రతను నిర్ధారించడంతో పాటు,ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు అవసరమైన చర్యలను ఎస్ ఐ తీసుకున్నారు. ఇదేవిధంగా గత కొన్ని రోజుల క్రితం భట్టిప్రోలు వ్యవసాయ మార్కెట్ సమీపంలో ఉన్న మూడు రహదారుల జంక్షన్ మలుపులలో నున్న ముళ్లపదలను, గుబురు చెట్లను తొలగించి వాహన చోదకులకు వెసులుబాటు కల్పించేందుకు జెసిబి లతో ముళ్లను తొలగించారు.పలు ప్రాంతాలలో రోడ్లకు మలుపుల లోనున్న ముళ్లపొదలను తొలగించి క్లియర్ చేయటంతో భట్టిప్రోలు గ్రామ ప్రజలు,ఎస్ ఐ అమీర్ చేస్తున్న కృషిని అభినందించారు.

# ఎమ్మిగనూరు లో శాలెం రాజు ఇంటి ముందు అభివృద్ధికార్యక్రమాలకు

## ఎమ్మెల్యే బివి శ్రీకారం, ప్రారంభోత్సవ పనులకు భూమి పూజ.



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 05, : ఎమ్మిగనూరు పట్టణంలోని వివిధ కాలనీలలో ఎమ్మెల్యే డా. బివి. జయ నాగేశ్వర్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.శనివారం పట్టణంలోని స్థానిక 8వ వార్డులో ఎంబి చర్చి దగ్గర అంబెడ్కర్ నగర్ బోర్డ్ ఆవిష్కరణ,బాబు జగ్జీవన్ రామ్ కాలనీ బోర్డ్ ఆవిష్కరణ, ఎరుకల కాలనీ లోని ఏకలవ్య నగర్ బోర్డ్ ఆవిష్కరణ చేసిన అనంతరం కాంపౌండ్ వాలుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 8వ వార్డు యూనిట్ ఇంచార్జి కదిరికోట షాలెం రాజు ఇంటి ముందు 10 లక్షలు రూపాయల నిధులతో సీసీ రోడ్డు కు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రారంభోత్సవం చేసిన సీసీ రోడ్ల నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# గ్లామర్ క్వీన్ శోభితడ ఎల్ కవర్‌పై కొత్త స్టైల్‌తో సందడి!









గ్లోబల్ బ్యూటీ శోభిత ధూళిపాళ్ల మరోసారి ఇంటర్నేషనల్ ఫ్యాషన్ వేదికపై తన ముద్ర వేసింది. ప్రతిష్టాత్మకమైన 'ఎల్' (జూూజు) మ్యాగజైన్ 'ది ఆర్ట్ ఇష్యూ' కోసం కవర్ స్టార్‌గా మారి అందరి దృష్టిని ఆకర్షించింది. తనదైన స్టైల్, గ్రేస్ మరియు అదిరిపోయే యాటిట్యూడ్‌తో శోభిత చేసిన ఈ ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కేవలం గ్లామర్ మాత్రమే కాకుండా, తన ఆలోచనలతో కూడా మెప్పిస్తున్న ఈ బ్యూటీ గురించి మరిన్ని విశేషాలు ఇప్పుడు చూద్దాం. మ్యాగజైన్ కవర్‌పై మెరుపులు: ఫ్యాషన్ ప్రపంచంలో ఎల్ మ్యాగజైన్ కవర్‌పై కనిపించడం అంటే సామాన్యమైన విషయం కాదు. శోభిత ధూళిపాళ్ల తన అద్భుతమైన పర్సనాలిటీతో ఆ అవకాశాన్ని దక్కించుకుంది. ఈ షూట్‌లో ఆమె ధరించిన అవుట్‌ఫిట్స్, ఆమె ఇచ్చిన పోజులు చాలా ఆర్టిస్టిక్‌గా ఉన్నాయి. కేవలం నటనతోనే కాకుండా, ఫ్యాషన్ సెన్స్‌తో కూడా శోభిత తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుందని ఈ కవర్ పేజీ చూస్తే అర్థమవుతోంది. ఆమె కళ్లలో ఉన్న తీక్షణత, ధరించిన హై-స్లిట్ డ్రెస్ ఫ్యాషన్ ప్రియులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ూశ్రీంశీ =ముఁ - ఆ హీరోయిన్ దృష్టిలో తమ్ముడే అత్యుత్తమ నటుడు! నటనలో తనదైన ముద్ర: శోభిత కేవలం గ్లామర్ డాల్‌గా మిగిలిపోవడానికి ఇష్టపడదు. ఆమె ఎంచుకునే పాత్రలు చాలా లోతుగా, ఆలోచింపజేసేలా ఉంటాయి. "మహిళలు విభిన్నమైన మనస్తత్వాలను కలిగి ఉన్నప్పుడే వారు చాలా ఆసక్తికరంగా కనిపిస్తారు" అని ఆమె ఈ ఇంటర్వ్యూలో తెలిపింది. అంటే కేవలం తెరపై కనిపించడం కోసమే కాకుండా, పాత్రలో లీనమై నటించడం తన నైజమని ఆమె చెప్పుకొచ్చింది. 'మేడ్ ఇన్ హెవెన్', 'గూఢచారి', 'మేజర్' వంటి చిత్రాలు ఆమె నటనలోని వైవిధ్యాన్ని ఇప్పటికే చాటిచెప్పాయి. ఈ షూట్ థీమ్ 'ఆర్ట్' కావడంతో, శోభిత తనలోని కళాత్మక కోణాన్ని ఆవిష్కరించింది. తన జీవితంలో క్యూరియాసిటీ అనేది తనను ముందుకు నడిపించే దారి అని ఆమె తెలిపింది. సినిమా అయినా, ఫ్యాషన్ అయినా అందులో కొత్తదనాన్ని వెతకడం ఆమెకు అలవాటు. ఫ్యాషన్ అనేది కేవలం బట్టలు వేసుకోవడం మాత్రమే కాదని, అది ఒక రకమైన భావ వ్యక్తీకరణ అని ఆమె నమ్ముతుంది.

అందుకే ఆమె ఫోటోషూట్‌లు ఎప్పుడూ రొటీన్‌కు భిన్నంగా, చాలా స్పెషల్‌గా ఉంటాయి. సోషల్ మీడియాలో వైరల్ ఫోటోలు: శోభిత ఈ ఫోటోలను షేర్ చేసిన కొద్దిసేపటికే అభిమానుల నుంచి భారీ స్పందన లభించింది. ఇక ముఖ్యంగా అక్కినేని నాగచైతన్యతో పెళ్లి తర్వాత ఆమెకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ కోసం నెటిజన్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఇలాంటి పవర్‌ఫుల్ ఫోటోషూట్‌తో రావడం ఆమె ఫ్యాన్స్‌కు ఫుల్ ట్రీట్ అని చెప్పాలి. కేవలం మన దేశంలోనే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో శోభిత క్రేజ్ పెరుగుతోందనడానికి ఈ ఎల్ మ్యాగజైన్ కవర్ ఒక నిదర్శనం.

# సీతమ్మ ఎగ్జిట్ తో యామీ గౌతమ్ సీన్లోకి!



బాలీవుడ్ డైరెక్టర్ ఆనంద్ ఎల్ . రాయ్ ధనుష్, కృతి సనన్ జంటగా 'తేరే ఇష్క్ మే' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇదొక రొమాంటిక్ లవ్ స్టోరీ. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. - ఆత్రాంగిరే - తర్వాత ధనుష్ తో ఆనంద్ తెరక్కిస్తోన్న మరో చిత్రం కావడంతో? ఈరేంజ్ బజ్ క్రియేట్ అవుతోంది. - గుడ్ లక్ జెర్రీ -, -% రక్షాబంధన్ - లాంటి సినిమాల వైఫల్యం తర్వాత ఆనంద్ ఎల్ . రాయ్ నుంచి రిలీజ్ అవుతోన్న చిత్రమిది. దీంతో ఈ సినిమాతో ఎలాగైనా కంబ్యాక్ అవ్వాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు తగ్గట్టే మార్కెట్లో బజ్ నెలకొంది. కాగా ఈ సినిమా సెట్స్ ఉండగానే ఆనంద్ మరో ప్రాజెక్ట్ కూడా సెట్ చేస్తున్నారు. - నయి నవేలీ - అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు బాలీవుడ్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. భారతీయ జానపద కథలతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన హారర్ కామెడీ కథగా తెలుస్తోంది. ఇందులో హీరోయిన్ గా కృతిసనన్ ఎంపికైంది. తేరే ఇష్క్ మే%-%లో కృతి పెర్ఫార్మెన్స్ చూసి మరోసారి హీరోయిన్ ఛాన్స్ తనకే ఇచ్చాడు ఆనంద్. అయితే ఇప్పుడా ప్రాజెక్ట్ నుంచి కృతిసనన్ అనూహ్యంగా తప్పుకుంది. ఆమె ఎందుకు ఎగ్జిట్ అయిందన్నది తెలియదు గానీ ..మరో ఆలోచన లేకుండా రాయ్ అదే పాత్రకు యామీ గౌతమ్ ని ఎంపిక చేసారు. కృతి కంటే ఇప్పుడా పాత్రకు యామీ పర్ఫెక్ట్ గా సూటవుతుందని చిత్ర వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో కృతిసనన్- ఆనంద్ ఎల్ రాయ్ మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ ఏవైనా తలెత్తాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరి అసలు కారణం ఏంటి? అన్నది తెలియాలి. ఈ ఏడాది చివరి నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని రాయ్ టీమ్ ప్లాన్ చేస్తోంది. ఇంతలోనే కృతి సనన్ తప్పుకోవడం..ఆమె స్థానంలోకి యామీ గౌతమ్ రావడం అంతా వేగంగా జరిగిపోయాయి. ప్రస్తుతం యామీ సక్సెస్ పరంగా మంచి స్వింగ్ లో ఉంది. %-%ఆర్టికల్ 370%-, -%ఓఎమ్ జీ 2%-% లాంటి శక్తివంతమైన కథలతో ప్రేక్షకుల్ని అలరిం చింది. త్వరలో - హక్ - అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇంతలోనే ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో నటించే అరుదైన అవకాశం ఒడిసి పట్టుకుంది.

# పూరీ 'స్లమ్ డాగ్'.. రిలీజ్ కు ఇబ్బందులు తప్పవా?






స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం ప్రస్తుతం టాలీవుడ్ లో చర్చనీయాంశంగా మారింది. కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి హీరోగా నటిస్తున్న ఆ సినిమాలో సంయుక్త మీనన్ హీరోయిన్ గా కనిపించనున్నారు. కీలక పాత్రల్లో టబు, దునియా విజయ్ కుమార్ నటిస్తున్నారు. రీసెంట్ గా ఆ మూవీకి స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్ అనే టైటిల్ ను ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. జనవరిలో విజయ్ సేతుపతి పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ టైటిల్ ను రివీల్ చేస్తూ.. విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై ఆసక్తి పెంచింది. పోస్టర్ లో ఆయన బిచ్చగాడి గెటప్ లో కనిపిస్తూ.. చేతిలో రక్తంతో తడిసిన కత్తి పట్టుకుని పవర్ ఫుల్ లుక్ లో మెప్పించారు. చుట్టూ చెల్లాచెదురుగా పడి ఉన్న డబ్బు కట్టలు కథలోని ఇంటెన్సిటీ సూచిస్తున్నాయి. సినిమాను పూరీ కనెక్ట్స్ బ్యానర్ పై పూరీ జగన్నాథ్ తో కలిసి చార్మీ కౌర్ నిర్మిస్తున్నారు. జేబీ మోషన్ పిక్చర్స్ తరపున జేబీ నారాయణరావు నిర్మాణంలో భాగమయ్యారు. సంగీతాన్ని హర్షవర్ధన్ రామేశ్వర్ అందిస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో చిత్రాన్ని విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏమిటంటే.. షూటింగ్ ను కేవలం ఐదు నెలల్లో పూర్తి చేశారు. అయితే సినిమా విడుదలకు ముందు కొన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించిన గత చిత్రం లైగర్ చుట్టూ ఉన్న ఆర్థిక వివాదాలే. ఆ సినిమా వల్ల కొంతమంది డిస్ట్రిబ్యూటర్లకు నష్టాలు వచ్చాయని, వారికి చెల్లించాల్సిన బకాయిలు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని టాక్ ఉంది. ఇక తర్వాత వచ్చిన డబుల్ ఇస్మార్ట్ సినిమా సమయంలో, బకాయిల్లో కొంత మొత్తం చెల్లించి, మిగిలిన దాన్ని సినిమా విడుదల తర్వాత చెల్లిస్తానని పూరీ మాటిచ్చారని సమాచారం. అయితే ఆ హామీ పూర్తిగా నిలబెట్టుకోలేదని ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. దీంతో కొందరు పంపిణీదారులు బకాయిలు క్లియర్ అయ్యేవరకు పూరీ జగన్నాథ్ సినిమాలు రిలీజ్ చేయనివ్వకూడదని వారు నిర్ణయించుకున్నారనే టాక్ వినిపిస్తోంది. ఇదే కారణంగా గతంలో విడుదలకు సిద్ధమైన పోకిరి రీ రిలీజ్ నిలిచిపోయిందని సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో స్లమ్ డాగ్ సినిమా విడుదల సమయంలో ఏం జరుగతుందోన్న ప్రశ్న ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. సినిమా షూటింగ్ పూర్తి అయినప్పటికీ, ఫైనాన్షియల్ క్లియరెన్స్ లేకపోతే రిలీజ్ ఆలస్యమయ్యే అవకాశాలు ఉన్నాయని టాక్. ఏదేమైనా కంటెంట్ పరంగా ఆసక్తి రేకెత్తిస్తున్న ఆ సినిమా,, విడుదల సమయంలో ఆర్థిక సమస్యలను ఎలా అధిగమిస్తుందన్నది చూడాల్సి ఉంది. ప్రేక్షకులు మాత్రం విజయ్ సేతుపతి- పూరీ జగన్నాథ్ కాంబినేషన్ పై మంచి అంచనాలు పెట్టుకున్నారు.

# చీరకట్టుతో చెమటలు పట్టిస్తున్న బేబమ్మ.. ఇంత సోయగాన్ని ఎలా మిస్ అయ్యాం?



కన్నడ బ్యూటీగా పేరు సొంతం చేసుకున్న కృతి శెట్టి తొలిసారి.. డైరెక్టర్ సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సన దర్శకుడిగా మారి తొలి ప్రయత్నంలో చేసిన 'ఉప్పెన' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఈ సినిమాలో బేబమ్మ పాత్రలో నటించి తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది కృతి శెట్టి. మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా, కృతి శెట్టి హీరోయిన్గా వచ్చిన ఈ సినిమా అతి తక్కువ సమయంలోనే 100కోట్ల క్లబ్లో చేరి సంచలనం సృష్టించింది. ఇద్దరికీ ఇది తొలి చిత్రమైనా.. తమ నటనతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకున్నారు. ఈ సినిమా తర్వాత నానితో శ్యామ్ సింగరాయ్, నాగచైతన్యతో బంగార్రాజు వంటి చిత్రాలు చేసి హ్యాట్రిక్ సొంతం చేసుకుంది. ఇండస్ట్రీలోకి వచ్చిన మొదట్లోనే హ్యాట్రిక్ అందుకున్న హీరోయిన్గా కూడా రికార్డు సృష్టించింది కృతి శెట్టి. ఆ తర్వాత పలు సినిమాలలో అవకాశాలు లభించాయి. కానీ వాటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయింది. అందులో భాగంగానే వరుస పరాజయాలు తలుపు తట్టడంతో కొంతకాలం ఇండస్ట్రీకి కూడా దూరమైంది ఇప్పుడిప్పుడే మళ్లీ తనను తాను కం బ్యాక్ చేసుకోవాలని చూస్తున్న కృతి శెట్టి.. ఇటు సోషల్ మీడియాలో గ్లామర్ ఫోటోలతో ప్రేక్షకులను అలరిస్తోంది. మొదట్లో పద్ధతిగా కనిపించి, ఆ తర్వాత గ్లామర్ డోస్ పెంచిన ఈమె తన అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈసారి ఏకంగా చీరకట్టుతోనే చూసే ఆడియన్స్ కు చెమటలు పట్టించేసింది కృతి శెట్టి. తాజాగా ఇంస్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు ఇన్ని రోజులు ఇంత అందాన్ని ఎలా మిస్ అయ్యాం అంటూ కామెంట్లు చేస్తున్నారు. శారీ విషయానికి వస్తే.. ఎంబ్రాయిడరీ నెట్టెడ్ లైట్ ఆరెంజ్ కలర్ తో డిజైన్ చేసిన చీరను కట్టుకొని , అందుకు కాంబినేషన్లో స్లీవ్ లెస్ బ్లౌజ్ ధరించింది. ఫ్రంట్ డీప్ వీ నెక్ తో డిజైన్ చేసిన బ్లౌజ్ లో తన ఎద అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది. ముఖ్యంగా జుట్టును వదులుగా వదిలేసి సింపుల్ జువెలరీ తో తన మేకోవర్ ను ఫినిష్ చేసింది. ఇందులో నడుము, ఎద అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు, అటు ఫేస్ ఎక్స్ప్రెషన్స్ కి కుర్రకారు ఫిదా అయిపోతున్నారు. పైగా ఈ ఫోటోలకు దేశి గర్ల్ వైబ్స్ అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ముఖ్యంగా ఈమె అందాలను చూసి ఏఐ జనరేటర్ లాగా ఉంది అని



కామెంట్లు చేస్తుంటే.. మరికొంతమంది లవ్, ఫైర్, స్మైల్ ఎమోజీలను షేర్ చేస్తున్నారు. ఇంకొంతమంది నువ్వే నా జాన్ అని కామెంట్లు పెడుతున్నారు. ఇలా ఎవరికి వారు తమ ప్రేమను ఒలకబోస్తూ కృతి శెట్టి ఫోటోలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కృతి శెట్టి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఈ ముద్దుగుమ్మ సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం తమిళంలో ఒక సినిమాలో నటిస్తోంది.





# విద్యార్థులకు సమంత విలువైన సలహా!

చదువు పేరుతో పిల్లలపై పాఠశాలలు, కళాశాలల ఒత్తిడి ఎక్కువవుతోందన్నది వాస్తవం. ర్యాంకుల కోసం బట్టి పట్టించే తీరు మారాలని ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నా? అవి అక్కడికే పరిమితమవుతున్నాయి. ఇళ్ల వద్ద తల్లిదండ్రులు కూడా ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో? పలు సూచనలు సలహాలు సైతం ప్రభుత్వాలు జారీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా నటి సమంత ఈ అంశంపై మాట్లాడింది. జీవితానికి మంచి మార్కులు, గ్రేడులే ముఖ్యం కావని మానవతా విలువలు కూడా అంతే అవసరమన్నారు. చదువుతో పాటు మంచి విలువలు ఉండేలా పిల్లలకు అన్ని రకాల విద్యలు నేర్పించాలన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సమయం దొరకడం లేదని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని విద్యార్థులకు సూచించారు. తాను విద్యార్థిగా ఉండి చాలా కాలమైందని.. కానీ ప్రస్తుతం విద్యార్థుల పడుతోన్న బాధలు, ఇబ్బందుల గురించి పత్రికల్లో , సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలు చూస్తుంటే గుండె తరుక్కు పోతుందన్నారు. పిల్లలు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారనిపిస్తుందన్నారు. తాను స్కూల్ చదువుకుంటోన్న రోజుల్లో అలాంటివి ఏవీ లేవనిస్నేహం, దయ, సానుభూతి, ఇతరుల పట్ల గౌరవం వంటి లక్షణాలే తనకు జీవితంలో ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. మంచి మనిషిగా ఎలా ఉండాలో పాఠశాల నేర్పిస్తుందన్నారు. అప్పుడు నేర్చుకున్నవే జీవితంలో ఎలా ముందుకు వెళ్లాలో సహకరిస్తాయంది. జీవితంలో ఎలాంటి పరిస్థితులు ఎదరైనా నిలబడే ధైర్యాన్ని కూడా పాఠశాల దశ నుంచే పిల్లలు అలవాటు చేసుకోవాలన్నారు. ఇలాంటి అంశాలతో కూడిన పాఠ్యాంశాలను జోడిస్తే బాగుంటుందన్నారు. 2023 లో దేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. మహారాష్ట్రలో అత్యధికంగా కేసులు నమోదయ్యాయని గుర్తు చేసారు. సమంత సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా ఉంటారన్న సంగతి తెలిసిందే. సొంతంగా చారిటీలను కూడా నిర్వహిస్తున్నారు. అనాధశ్రమాలు, పిల్లలను చదివించడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారు.ప్రస్తుతం సమంత నటిగా సినిమాలు చేయని సంగతి తెలిసిందే. బాలీవుడ్ లో వెబ్ సిరీస్ లకు పని చేస్తోంది. కొత్త సినిమాలకు సంబంధించి అప్ డేట్స్ త్వరలో వచ్చే అవకాశం ఉంది.

# డా" సర్వేపల్లి జీవితం ఆదర్శప్రాయం

సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య



బంటుమిల్లి శ్రీవార్త న్యూస్: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ఆదర్శప్రాయమని కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య అన్నారు. ఉపాధ్యాయులు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని శనివారం కొమ్మారెడ్డి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్కూల్ హెచ్ఎం. ఎన్.శ్రీనివాసరావు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించి ఉపాధ్యాయుల విశిష్టత, వారి యొక్క త్యాగనిరతిని తెలియజేశారు. ఉపాధ్యాయదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా కొమ్మారెడ్డిఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య మాట్లాడుతూ డా×× సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఆదర్శప్రాయమని, రాధాకృష్ణన్ గారి జీవిత విశేషాలను, గొప్పదానాన్ని తెలియజేశారు. భావిభారత పౌరులను తయారుచేసే నిత్యశ్రామికులు, నిరంతర జ్ఞానప్రదాతలు ఉపాధ్యాయులని, మనదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి కావలసిన అత్యుత్తమ విద్యను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదని, ఒక విద్యార్థి వ్యక్తిత్వాన్ని సంపూర్ణంగా తీర్చిదిద్ది, జీవితంలో మంచి, చెడులు నేర్పేది, భవిష్యత్ కు కావలసిన అన్ని సామర్థ్యాలను నేర్పి భవితకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య, వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హారణి స్కూల్ హెచ్ఎం. ఎన్.శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న వికృర్తి



అవనిగడ్డ సెప్టెంబర్ 5 శ్రీ వార్త: అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి వికృర్తి వెంకట శ్రీనివాసరావు నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు శుభకార్యాల్లో శనివారం పాల్గొని నూతన వధూవరులను, చిన్నారిని ఆశీర్వదించారు. అవనిగడ్డలో టీడీపీ సీనియర్ నాయకులు మేగావత్తు గోపి మనవడు వినయ్ కుమార్ వివాహ రిసెప్షన్ వేడుకకు వికృర్తి హాజరై నూతన వధూవరులు వినయ్ కుమార్, శ్రావణి దంపతులను ఆశీర్వదించారు. అవనిగడ్డ ఏ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన బ్యాంకు సుబ్బారావు మనవరాలు చిన్నారి ఇషిక తన్వి నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో కుటుంబసభ్యులతో కలసి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# సీనియర్ పాత్రికేయులకు ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సత్కారం



అవనిగడ్డ సెప్టెంబర్ 5 శ్రీ వార్త: గురుపూజ దినోత్సవం పురస్కరించుకొని అవనిగడ్డ నియోజకవర్గంలో సీనియర్ పాత్రికేయులైనటువంటి నాగాయలంక మండలానికి చెందిన పెన్ యూనియన్ రాష్ట్రకమిటి వర్కింగ్ ప్రెసిడెంట్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్-ఇండియా (చీఖజీ-×) జాతీయ కార్యవర్గ సభ్యులు సింహాద్రి కృష్ణ ప్రసాద్, అవనిగడ్డ గ్రామానికి చెందిన దివి సారంగపాణి అయ్యంగార్ లను స్థానిక అవనిగడ్డ ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఇరువురిని సత్కరించి గురుపూజోత్సవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిడబ్ల్యుజేఎఫ్ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి జొన్న రవిశంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండవీటి సురేష్, యూరి గగరియన్, గౌరవ అధ్యక్షులు గొరుముచ్చు సూర్యనారాయణ, అవనిగడ్డ నియోజకవర్గ అధ్యక్షులు అలపర్తి గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి లంకే శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఆకుల అజయ్ కుమార్, కోశాధికారి మోపిదేవి అమ్మన్న, సహాయ కార్యదర్శి కుంపటి బాబురావు కార్యవర్గ సభ్యులు ఉదయగిరి ప్రశాంత్, కుంపటి వెంకట సుబ్బారావు, కంచర్లపల్లి వెంకట నాంచారయ్య, సీనియర్ పాత్రికేయులు పిరాటి తులసిరాం, కైతేపల్లి చంద్రశేఖరరావు, తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆత్మ బంధువు మదర్ థెరిస్సా..వికృర్తి



అవనిగడ్డ సెప్టెంబర్ 5 శ్రీ వార్త: మదర్ థెరిసా వర్ధంతి పురస్కరించుకుని అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వికృర్తి శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలు, అనాథలు, నిరుపేదలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారి కోసం మదర్ థెరిసా చేసిన సేవలు ప్రపంచానికే ఆదర్శమని అన్నారు. ప్రేమ, కరుణ, సేవాభావంతో జీవితాన్ని మానవ సేవకు అంకితం చేసిన మహోన్నత వ్యక్తి మదర్ థెరిసా అని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల కోసం ఆమె చేసిన సేవలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.మానవ సేవే మాధవ సేవ అనే సందేశాన్ని తన జీవితంతో చాటిచెప్పిన మదర్ థెరిసా ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో భాగస్వాములు కావాలని వికృర్తి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మదర్ థెరిసాకు ఘనంగా నివాళులు అర్పించారు.

# చిట్టూర్పులో విద్యుదాఘాతంతో రెండు పూరీళ్లు దగ్ధం

**-తృటిలో తప్పిన ప్రాణాపాయం - కట్టుబట్టలతో బయటపడిన బాధితులు**



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ : మండల పరిధిలోని చిట్టూర్పులో శుక్రవారం అర్థరాత్రి విద్యుదాఘాతం కారణంగా అగ్ని ప్రమాదంలో రెండు పూరీళ్లు దగ్ధం అయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు చిట్టూర్పుకు చెందిన లుక్కా రాణి, ఆమె కుమార్తె గంజి అనూష, ఇద్దరు పిల్లలతో పక్క పక్కనే ఇళ్లు నిర్మించుకుని ఉంటున్నారు. ఈ అగ్ని ప్రమాదంలో రాణికి చెందిన విలువైన బంగారు, వెండి వస్తువులతో పాటు రైస్కార్డు, ఆధార్, బ్యాంకు పుస్తకాలు, తదితర వస్తువులనీ కాలిపోగా రూ.2 లక్షల ఆర్థిక నష్టం జరగ్గా, అనూషకు సంబందించిన విలువైన వెండి బంగారు ఆభరణాలు, రైస్కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పుస్తకాలు, తదితర వస్తువులన్నీ కాలిపోగా రూ.3 లక్షల వరకు ఆర్థిక నష్టం జరిగినట్లు తెలిపారు. స్థానికులు ఫైర్ స్టేషన్కు సమాచారం ఇవ్వగా మొవ్వ ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు.



**కట్టుబట్టలతో మిగిలిన రాణి, అనూష కుటుంబాలు :**

విషయం తెలుసుకున్న తహసీల్దార్ బి. విజయ ప్రసాద్ పరామర్శించి వెంటనే ఇరువురికి బియ్యం, కందిపప్పు అందించాలని వీఆర్వో పి.శ్రీనివాసరావును ఆదేశించారు. కొడాలి పీఏసీఏస్ ఛైర్మన్ గుత్తికొండ వర ప్రసాద్ బియ్యం, కందిపప్పు అందించారు..ఆయా కుటుంబాలను దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం ముందుకు వచ్చి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అత్యంత వైభవంగా బంటుమిల్లి సెయింట్ జాన్స్ హైస్కూల్ లో గురుపూజోత్సవం

జానకీ లక్ష్మి, రాజేశ్వరీ మేడంలకు ఘన సన్మానం

(ఎస్. ఎస్. అర్. ఆంజనేయులు)



బంటుమిల్లి శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి ): కృష్ణాజిల్లా బంటుమిల్లి సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు గురుపూజోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఈ హైస్కూల్ ప్రిన్సిపాల్, డైరెక్టర్ సాబ్ జాన్, శ్రీమతి ఝాన్సీ పూలమాలలు వేసి ఆయన జీవిత విషయాలను వివరించారు. ఈ హైస్కూల్లో దాదాపు 30 సంవత్సరాల పాటు పనిచేసిన శ్రీధరమల్లె జానకీ లక్ష్మి, జోస్యుల రాజేశ్వరిలను ఎంతో ఘనంగా సన్మానించారు. సాబ్ జాన్ వారికి శాలువాలు కప్పగా ఆయన సతీమణి ఝాన్సీ పూలమాలలు వేశారు. వీరికి మెమోటోలను అందచేశారు. ఇక్కడ పనిచేస్తున్న టీచర్లు అందరూ పాల్గొనడం విశేషం. సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్, డైరెక్టర్ సాబ్ జాన్ శ్రీమతి ఝాన్సీ మాట్లాడుతూ ఈ విద్యాసంస్థలో 30 ఏళ్ళు పనిచేసి మా అందరి అభిమానం చూరగొన్న జానకీ మేడం, రాజేశ్వరీ మేడంని సత్కరించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. శ్రీమతి ఝాన్సీ మాట్లాడుతూ, వీరు టీచర్లుగా పనిచేసినప్పుడు తాను చిన్న తాను 5 ఏళ్ళు వయస్సుగల చిన్న పిల్లలని ఈనాటికి కూడా వారు తమ విద్యా సంస్థ, తమ కుటుంబం పట్ల ప్రేమాభిమానాలు కొనసాగించడం వారితో తమకున్న అభిమానానికి నిదర్శనమని చెప్పారు. సాబ్ సార్ మాట్లాడుతూ ఒకేచోట 30 ఏళ్ళు టీచర్లుగా సేవలు అందించిన వీరికి అభినందనలు, వీరిని సత్కరించడం ప్రస్తుతం పనిచేస్తున్న టీచర్లకు గర్వకారణమన్నారు. జానకీ మేడం, రాజేశ్వరీ మేడంని ఆదర్శంగా ఉపాధ్యాయులు పనిచేయాలని, మన విద్యా సంస్థకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకొని రావాలని కోరారు. 1983 లో సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, 1994 నుండి హైస్కూల్ గా మారడం, 10 వ తరగతిలో రాష్ట్రంలో రెండవ స్థానం సంపాదించడం వెనుక ఉపాధ్యాయులు కృషి ఉందని చెబుతూ ప్రిన్సిపాల్ సాబ్ జాన్ ప్రస్తుతం తమ విద్యా సంస్థలో పనిచేస్తున్న టీచర్లను అభినందించారు. 30 సంవత్సరాల పాటు టీచర్లుగా పనిచేసిన సీనియర్ టీచర్లు శ్రీధరమల్లె జానకీ లక్ష్మి, జోస్యుల రాజేశ్వరి మాట్లాడుతూ ఈ విద్యా సంస్థ వ్యవస్థాపకులు కీ.శే . కె .కె. మత్యూ, శ్రీమతి రాచెల్ మాథ్యూస్ ఈ విద్యా సంస్థను అభివృద్ధి చేశారని అదేవిధంగా నేడు సాబ్ జాన్ శ్రీమతి ఝాన్సీ కూడా వారి బాటలో నడుస్తూ హైస్కూల్ స్థాయివరకు ఈ విద్యా సంస్థను అభివృద్ధిచేశారని, భవిష్యత్తులో ఇంటర్మీడియట్ వరకు ఈ హైస్కూలును విస్తరించాలని కోరారు. తాము ప్రస్తుతం ఇక్కడ ఉపాధ్యాయులుగా పనిచేయకపోయినా తమను గుర్తించి తమకు ఇంత ఘనంగా సన్మానం చేసినందుకు హైస్కూల్ యాజమాన్యానికి, ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు . తాము పనిచేసిన 30 ఏళ్ల కాలంలో పనిచేసిన టీచర్లను అందరినీ ఆహ్వానించినందుకు సాబ్ జాన్, శ్రీమతి ఝాన్సీ లకు ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ టీచర్లు తిరుమల, స్టీవెన్ తదితరులు పాల్గొన్నారు.



# అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

**- ప్రత్యేక అధికారి పి శ్రీనివాసరావు**

తెలుగురావుపాలెం పంచాయతీలో గ్రామ సభ



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ : మండల పరిధిలోని తెలుగురావుపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు కార్యదర్శి గొరిపర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి పి. శ్రీనివాసరావు గ్రామ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తించి గ్రామ సభలో చదివి వినిపించి ఏమైనా తప్పులు, తడకలు ఉంటే తెలియజేయలన్నారు. కార్యదర్శి జి.సుధాకర్ మాట్లాడుతూ పంచాయతీలో మొత్తం 934 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 436 మంది పురుషులు, మహిళలు 498మంది ఉన్నారన్నారు. రిజర్వేషన్ ప్రకారం ఎస్సీలు 668 మంది, ఎస్టీలు 85 మంది, బీసీలు 42 మంది, ఓసీలు 139 మంది మొత్తం 934 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. గ్రామస్తులు, సచివాలయం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు -

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది :....ప్రిన్సిపాల్ సాయి సుధీర్



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్: స్థానిక శిడింబి అగ్రహారంలో గల నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



క్లస్టర్ ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాస్ ఆదేశానుసారం ప్రిన్సిపాల్ సి.హెచ్. సాయి సుధీర్ అధ్యక్షతన ఈ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో ముఖ్య అతిథిగా విచ్చేసిన క్లస్టర్ ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకునే కారణాన్ని వివరిస్తూ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని ఉపాధ్యాయులందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ప్రిన్సిపాల్ సి.హెచ్. సాయి సుధీర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, ఈ వృత్తిలో కొనసాగే వారు బాధ్యతాయుతంగా ఉండాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు రోల్ మోడల్ గా ఉండాలని సూచించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు తమ సందేశాన్ని ఇచ్చారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులు క్లస్టర్ ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాస్ ను, ప్రిన్సిపాల్ సి.హెచ్. సాయి సుధీర్, హై స్కూల్ అకడమిక్ డీన్ జె. భవీంద్ర, టెన్త్ క్లాస్ ఇంచార్జ్ పరసా రాము, ఈ-చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ ఎం. దివ్య వాణి, ఈ-కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ డి. చందన, పీఈటీ విజయ్, ఏవో వి. రవి కుమార్ లను, ఇతర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా సత్కరించారు.

# 68 మందిలో 57 మంది డీలర్లు రూ.10 వేలు డిపాజిట్ చేసి ఆన్ బోర్డింగ్ పూర్తి

మిగిలిన 11 మంది రెండు రోజుల్లో పూర్తి చేయాలి ...

జిల్లా పౌరసరఫరాల అధికారి టీ శివరామ ప్రసాద్



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్: కృష్ణాజిల్లాలో మీ మార్టుల ఏర్పాటుకు ఎంపికైన 275 మంది ఎఫ్ పీ షాపు డీలర్లలో మొదటి దశలో గుర్తించిన 68 మందిలో 57 మంది డీలర్లు రూ.10,000/- చొప్పున నిర్ణీత మొత్తాన్ని డిపాజిట్ చేసి ఆన్ బోర్డింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారని జిల్లా పౌరసరఫరాల అధికారి టీ శివరామ ప్రసాద్ తెలిపారు. ఆయన అధ్యక్షతన ది.5.09.2026 తేదీన సాయంత్రం 3.00 గంటలకు సీఎస్ డిటీస్ మరియు మొదటి దశలో ఎంపికైన మీ మార్టు డీలర్లతో సమావేశం నిర్వహించి, ఆంధ్ర మీ మార్టుల ఏర్పాటు, ఆన్ బోర్డింగ్ ప్రక్రియ మరియు త్వరితగతిన కార్యకలాపాలు ప్రారంభించే అంశాలపై పలు కీలక సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా, ఆన్ బోర్డింగ్ ప్రక్రియను పూర్తి చేసిన డీలర్లు మీ మార్టులను త్వరితగతిన ప్రారంభించి, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా



పౌరసరఫరాల అధికారి ఆదేశించారు.కృష్ణాజిల్లాలో మొత్తం 1,059 ఎఫ్ పీ షాపులు ఉండగా, 275 ఎఫ్ పీ షాపు డీలర్లను మీ మార్టుల ఏర్పాటుకు ఎంపిక చేశారు. మొదటి దశలో 68 మంది ఎఫ్ పీ షాపు డీలర్లను గుర్తించగా, వారిలో 57 మంది డీలర్లు ఒక్కొక్కరు రూ.10,000/- చొప్పున నిర్ణీత మొత్తాన్ని డిపాజిట్ చేసి ఆన్ బోర్డింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. మిగిలిన 11 మంది డీలర్లు రెండు రోజుల వ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మీ మార్టుల ద్వారా వినియోగదారులకు నాణ్యమైన నిత్యావసర సరుకులు మరియు సరసమైన ధరలకు అందుబాటులోకి రావడంతో పాటు, అర్హత కలిగిన ఎఫ్ పీ షాపు డీలర్లకు అదనపు వ్యాపార అవకాశాలు కల్పించడం మరియు స్థానిక రిటైల్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యమని జిల్లా పౌరసరఫరాల అధికారి టీ శివరామ ప్రసాద్ తెలిపారు. బహిరంగ మార్కెట్ లో నిత్యావసర వస్తువులు రెట్లు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రెట్లు ప్రభావం వినియోగదారునికి పడకుండా, తక్కువ ధరకు తీసుకొచ్చే క్రమంలో భాగంగా, జిల్లాలోని ప్రతి వినియోగదారునికీ లబ్ధి చేకూరుతుందని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం మన గురుతర భాధ్యతను గుర్తుచేస్తోంది

రాజమండ్రి లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అలోక్ చంద్రుడు

(ఎస్.ఎస్. ఆర్. ఆంజనేయులు)



రాజమహేంద్రవరం శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి): గురుపూజోత్సవం అత్యంత ఘనంగా రాజమండ్రి జి.ఎస్. కె.ఎం. లా కళాశాలలో జరిగింది. గురుశిష్యుల మధ్య ఉండవలసిన పవిత్ర బంధాన్ని నేటి తరం పునః పరిశీలించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజమండ్రి లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అలోక్ చంద్రుడు పేర్కొన్నారు. ఈ రోజు భారత దేశ కీర్తి ప్రతిష్ఠలు ఉపాధ్యాయులకు గుర్తింపు లభించాయంటే అది రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ వల్ల వచ్చాయన్నారు. ఒక ఆచార్యుని స్థాయి నుండి భారత దేశ రాష్ట్రపతి అయిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం కావడం అది ఉపాధ్యాయులకు పండుగ అని చెప్పారు. అక్షర శిల్పుల త్యాగాలను స్మరించుకుంటూ నేటి తరానికి ఒక కొత్త చైతన్యాన్ని రగిలించే ఆలోచనలతో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం , ఉపాధ్యాయ దినోత్సవం మన గురుతర భాధ్యతను గుర్తుచేస్తున్నాయన్నారు. టెక్నాలజీ ఎంత పెరిగినా గురువు స్థానాన్ని ఏ డిజిటల్ స్క్రీన్ భర్తీ చేయలేదని చెప్పారు. ఉపాధ్యాయులు కేవలం ఉద్యోగులు మాత్రమే కారని వారి శ్రమ వెనుక ఒక తరం భవిష్యత్తు దాగి ఉందనే సత్యాన్ని నేటి తరం గ్రహించాలని కోరారు. లా కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులను శాలువాలతో, పూల మాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ ఎస్. మధుసూదన రావు, సీనియర్ అడ్వకేట్ మరియూ ఫాకల్టీ పి. శ్రీనివాస రావు, డైరెక్టర్ శరత్, వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి లక్ష్మీ శ్రీనివాస్ మరియూ లా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## గుండుపాలెంలో కూటమి ప్రభుత్వ
# రెండేళ్ల పాలనపై ఇంటింటి ప్రచారం

సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించిన గోపు సత్యనారాయణ



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్: కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బందరు మండలం గుండుపాలెం పంచాయతీలో బూత్ నంబర్లు 181, 182 పరిధిలో శుక్రవారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పాల్గొని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, వాటి ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు. ప్రభుత్వ పథకాలపై రూపొందించిన కరపత్రాలను ఇంటింటికీ అందజేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని గోపు సత్యనారాయణ సూచించారు. ప్రజల సమస్యలు, అభిప్రాయాలను కూడా నేరుగా తెలుసుకున్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వం – ప్రజలతోనే పార్టీ" అనే లక్ష్యంతో నిర్వహించిన ఈ ప్రచారానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో బందరు మండల టీడీపీ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ తలారి సోమశేఖర్, తూమాటి బసవ శంకర్ రావు, వీరమాచినేని నరసింహారావు, వడ్లమూడి వేణు, వడ్లమూడి రాజేష్, తిరుమలశెట్టి ఫరీదు, తిరుమలశెట్టి ప్రసాద్, వేమూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఈడేపల్లి శక్తి గుడి దేవాలయంలో
# అన్న ప్రసాద వితరణలో కొల్లు పునీత్



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ : మచిలీపట్నం ఈడేపల్లి శక్తి గుడి దేవాలయంలో శ్రావణమాస ముగింపు సందర్భంగా ఈరోజు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తనయుడు కొల్లు పునీత్ విచ్చేశారు. ఆలయ ప్రతినిధి విన్నకోట నరసింహారావు ఆలయ సాంప్రదాయం ప్రకారం అమ్మవారి శాలువాతో సత్కరించి వేద ఆశీర్వచనం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా విన్నకోటనరసింహారావు, జోగి రామకృష్ణ, ఆళ్ల శివ, గడ్డంరాజు మాట్లాడుతూ శ్రావణమాసం మొదలుకుని చివరి రోజు వరకు శక్తి గుడి దేవాలయంలో విశిష్ట పూజలు నిర్వహించి ఈరోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అమ్మవారు శాంతి చెందటానికి ముత్తైదువులు, సుహాసినిలచే, 108 బిందెల పసుపు జలాలతో అమ్మవారిని అభిషేకిస్తామని పేర్కొన్నారు భక్తులందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు .ఈ కార్యక్రమంలో విన్నకోట నరసింహారావు, జోగిరామకృష్ణ, ఆళ్లశివ, గడ్డంరాజు, విన్నకోట పెద్దోడు, వేముల బుజ్జి, దేవనూరి వీరబాబు సూదగాని అచ్యుత్, దుర్గ పుర ప్రముఖులు దేవాలయ కమిటీ ప్రతినిధులు దేవాలయ అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



## తరకటూరులో ఘనంగా విశ్వ హిందూ పరిషత్ స్థాపన దివస్



కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్: ధర్మ పరిరక్షణ, హిందూ సమాజ సంఘటనం, గోసంరక్షణ, సామాజిక సమరసతకు పునఃసంకల్పంతో తరకటూరు గ్రామంలో విశ్వ హిందూ పరిషత్ స్థాపన దివస్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 5వ తేదీ ఉదయం 11 గంటలకు కమ్మెల పోతురాజు గోశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు, ధార్మిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ హిందూ ధర్మం భారతీయ సంస్కృతికి మూలాధారమని, ధర్మ పరిరక్షణ అంటే కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా సంస్కృతి, కుటుంబ విలువల పరిరక్షణ, సమాజ సేవ, దేశ సేవకు ప్రాధాన్యత ఇవ్వడమేనని పేర్కొన్నారు. "హిందవః సోదరాః సర్వే" అనే భావనతో కుల, ప్రాంత, ఆర్థిక భేదాలకు అతీతంగా హిందూ సమాజం ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భారతీయ సంప్రదాయంలో గోమాతకు ఉన్న విశిష్ట స్థానాన్ని గుర్తుచేస్తూ గోశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, గోసేవ ద్వారా సేవాభావం, కరుణ వంటి విలువలు పెంపొందుతాయని తెలిపారు. యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, భారతీయ సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించాల్సిన అవసరం ఉందని, సామాజిక సమరసతను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తనికెళ్ల సత్య రవికుమార్, డా. ధన్వంతరి ఆచారి, పీవీఎస్ నాయుడు, జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, వర్రే రాజశేఖర్, టీటీడీ ప్రసాద్, పోతురాజు, కోడె వెంకటేశ్వరరావు, వసుంధర, శైలత, శంకరరావు, మహంకాళి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ పుట్టగుంట సతీష్ కుమార్తె
## డాక్టర్ అన్విత--డాక్టర్ దివ్యాంత్ చౌదరి నిశ్చితార్థం

ఆశీస్సులు అందించిన సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ

శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టుల జాతీయ సంఘ నేతలు బడే ప్రభాకర్, తాడి రంగారావు



విజయవాడ శ్రీ వార్త న్యూస్ : లయన్స్ క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్, ప్రముఖ పారిశ్రామికవేత్త , సంఘసేవకులు డాక్టర్ పుట్టగుంట వెంకట సతీష్ కుమార్ , శ్రీమతి పుట్టగుంట రోజ దంపతుల కుమార్తె డాక్టర్ అన్విత, డాక్టర్ మొవ్వ వెంకట రాజేష్, శ్రీమతి మొవ్వ శ్రీలేఖ దంపతుల కుమారుడు డాక్టర్ దివ్యాంత్ చౌదరి నిశ్చితార్థ మహోత్సవం శుక్రవారం కంకిపాడులోని ఆయానా హోటల్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగింది. వేదమంత్రాల నడుమ సంప్రదాయబద్ధంగా జరిగిన నిశ్చితార్థ వేడుకలో ఇరు కుటుంబాల పెద్దలు, బంధువులు, రాజకీయ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాబోయే నవదంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ హాజరై డాక్టర్ అన్విత, డాక్టర్ దివ్యాంత్ చౌదరిలను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా), న్యూఢిల్లీ సంఘ ఉపాధ్యక్షుడు బడే ప్రభాకర్, పెన్ రాష్ట్ర సంఘ నాయకులు తాడి రంగారావు హాజరై కాబోయే నవదంపతులను ఆశీర్వదించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.





# ఉపాధ్యాయులే విద్యార్థుల వ్యక్తిత్వానికి మార్గదర్శకులు

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధతో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

మార్కులకే పరిమితం కాకుండా విలువల విద్య అందించాలి

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఎం నవీన్

జెడ్పీ కన్వెన్షన్ హాల్లో జిల్లా స్థాయి వేడుకలు ఘనంగా నిర్వహణ





మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ : ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా విద్యార్థుల్లో విలువలు, మానవీయత, ఆత్మవిశ్వాసం, దేశభక్తి వంటి సుగుణాలను పెంపొందించి, వారిని బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఎం నవీన్ పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి, 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు. శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జిల్లా స్థాయి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో జిల్లాలో విద్యాభివృద్ధికి ఉత్తమ సేవలు అందించిన 39 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ తల్లి, తండ్రి, గురువు ప్రతి వ్యక్తి జీవితంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థుల నిర్మాణాత్మక దశలో ఉపాధ్యాయుల ప్రవర్తన, మాటతీరు, వ్యవహారశైలి, క్రమశిక్షణ, బోధనా విధానం వంటి ప్రతి అంశాన్ని విద్యార్థులు నిశితంగా గమనిస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు చేసే ప్రతి పని విద్యార్థులకు ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని, అందువల్ల ఉపాధ్యాయులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.



ప్రతిభావంతులైన విద్యార్థులతో పాటు వెనుకబడిన విద్యార్థులూ మన బాధ్యతే అని స్పష్టం చేశారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థిని ఎలా ప్రోత్సహిస్తారో, తక్కువ మార్కులు సాధించిన లేదా చదువులో వెనుకబడిన విద్యార్థిపైనా అదే స్థాయిలో వ్యక్తిగత శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేక అవసరాలు ఉంటాయని, వాటిని గుర్తించి తగిన విధంగా బోధించడం ఉపాధ్యాయుల బాధ్యత అని పేర్కొన్నారు.



ప్రస్తుత కాలంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా విస్తృతమైన సమాచారాన్ని పొందగలుగుతున్నప్పటికీ, విద్యార్థి ఎందుకు ప్రశ్న అడుగుతున్నాడు, అతనికి ఏం అవసరం, అతని బలాలు--బలహీనతలు ఏమిటి అనే విషయాలను గుర్తించి ఆత్మవిశ్వాసాన్ని నింపగలిగేది ఉపాధ్యాయుడు మాత్రమేనని అన్నారు. విద్యార్థులకు కేవలం సమాచారాన్ని అందించడం కాకుండా స్ఫూర్తిని, విలువలను, మానవీయ దృక్పథాన్ని నేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న మౌలిక, డిజిటల్ సౌకర్యాలను సమర్థవంతంగా వినియోగించుకుని బోధనా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. కృత్రిమ మేధస్సు సహా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధన అందించాలని కోరారు. తెలుగు భాష పరిరక్షణకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఇన్‌చార్జ్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు తెలుగు భాషను సరిగ్గా మాట్లాడటం, చదవడం, రాయడం నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.

జిల్లా కలెక్టర్ ఇప్పటికే నిర్దేశించిన 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యాన్ని సాధించేందుకు ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించాలంటే ప్రతిభావంతులైన విద్యార్థులతో పాటు చదువులో వెనుకబడిన చివరి విద్యార్థిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి, అతనిని ఉత్తీర్ణుడిగా తీర్చిదిద్దాలని సూచించారు. వచ్చే ఏడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు మరింత ప్రోత్సాహం, గుర్తింపు కల్పించాలని కోరారు.

సైకిల్‌పై జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్.. కాలుష్య రహిత దినానికి ప్రోత్సాహం

స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా యంత్రాంగం ప్రతి శనివారాన్ని కాలుష్య రహిత దినంగా పాటిస్తున్న నేపథ్యంలో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఎం నవీన్ సైకిల్‌పై ప్రయాణించి జెడ్పీలో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ సైక్లింగ్‌ను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈవో యువి సుబ్బారావు, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ నాని, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, డిప్యూటీ డీఈవోలు శేఖర్ సింగ్, కే రవి కుమార్, ఏడి ఎం విద్యాలత, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కే విజయ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డెమోక్రాటిక్ జర్నలిస్ట్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అడ్
# హాక్ కమిటీ కన్వీనర్‌గా డాక్టర్ బరిగెల శివ



హైదరాబాద్, శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి: డెమోక్రాటిక్ జర్నలిస్ట్స్ యూనియన్ (డీజేయూ) తెలంగాణ రాష్ట్ర అడ్ హాక్ కమిటీని ఏర్పాటు చేసింది. యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బళ్ళ రాధాకృష్ణ, వ్యవస్థాపక సభ్యుడు మరిదు ప్రసాదబాబు సంయుక్తంగా తెలంగాణ రాష్ట్ర అడ్ హాక్ కమిటీ సభ్యులను నియమించారు. తెలంగాణ రాష్ట్ర డెమోక్రాటిక్ జర్నలిస్ట్స్ యూనియన్ అడ్ హాక్ కమిటీ కన్వీనర్‌గా డాక్టర్ బరిగెల శివ (జై భీమ్ టీవీ) ను నియమించారు. జర్నలిజం రంగంలో ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, సామాజిక అంశాలను వెలుగులోకి తీసుకువస్తున్న డాక్టర్ బరిగెల శివకు ఈ కీలక బాధ్యత దక్కడం పట్ల పలువురు జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు అభినందనలు తెలియజేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర అడ్ హాక్ కమిటీ కన్వీనర్‌గా డాక్టర్ బరిగెల శివ -- జై భీమ్ టీవీ వ్యవహరించనుండగా, కమిటీ సభ్యులుగా ఉరిటి హిమబిందు -- ఐ న్యూస్, కొత్త కల్పన - ఇండియన్ రిపబ్లిక్ టీవీ, ఎం.ఎస్. ఆనందరావు -- 6 టీవీ, వి. జ్యోతిబసు -- రాజ్ న్యూస్, వన్నాల వేణు -- జీ టీవీ, డి.ఆర్.కె. రాజు -- సాక్షి దినపత్రిక, విజయ్ సాధు -- దయల్ న్యూస్, స్టాలిన్ మర్లపాటి -- నేషనలిస్ట్ హబ్‌ను నియమించినట్లు డీజేయూ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బళ్ళ రాధాకృష్ణ, వ్యవస్థాపక సభ్యుడు మరిదు ప్రసాదబాబు మాట్లాడుతూ, తెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కుల పరిరక్షణ, సంక్షేమం, చిన్న మరియు స్వతంత్ర మీడియా సంస్థలకు ప్రోత్సాహం వంటి అంశాలపై అడ్ హాక్ కమిటీ ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో జర్నలిస్టుల ఐక్యతను బలోపేతం చేయడం, మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం, వృత్తిపరమైన హక్కులు, సంక్షేమం కోసం పోరాడటం అడ్ హాక్ కమిటీ ప్రధాన లక్ష్యంగా పనిచేయనున్నట్లు తెలిపారు. వివిధ మీడియా సంస్థలకు చెందిన అనుభవజ్ఞులైన జర్నలిస్టులతో తెలంగాణ రాష్ట్ర అడ్ హాక్ కమిటీని ఏర్పాటు చేయడం ద్వారా డెమోక్రాటిక్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్రంలో తన కార్యకలాపాలను మరింత విస్తరించే దిశగా అడుగులు వేస్తోందని జర్నలిస్టు వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర డెమోక్రాటిక్ జర్నలిస్ట్స్ యూనియన్ అడ్ హాక్ కమిటీ కన్వీనర్‌గా డాక్టర్ బరిగెల శివకు బాధ్యతలు దక్కడంపై జై భీమ్ టీవీ, జై భీమ్ న్యూస్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. కొత్త బాధ్యతల్లో డాక్టర్ బరిగెల శివ విజయవంతంగా పనిచేసి తెలంగాణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు.



## వైభవంగాలి తోట మణిబాబు వివాహ రిసెప్షన్

హాజరై ఆశీస్సులు అందించిన మెండు చక్రపాణి



హైదరాబాద్ శ్రీ వార్త న్యూస్: తోట చంద్రశేఖర్‌రావు కజిన్ తోట మణి బాబు - వర్ష లు నవ దంపతులచే శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణం శనివారం హైటెక్ సిటీ ఆదిత్యా క్యాపిటల్ హైట్స్ ప్రాంగణంలో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు మాజీ ఐఏఎస్ అధికారి తోట చంద్రశేఖర్‌రావు, ఇండియన్ రైల్వేస్ ఇర్ఫాన్ ఇంటర్నేషనల్ (ఢిల్లీ) అదనపు జనరల్ మేనేజర్, ఢిల్లీ తెలుగు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మెండు చక్రపాణి, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా), న్యూఢిల్లీ సంఘం ఉపాధ్యక్షుడు బడే ప్రభాకర్, ఆవుల రంగబాబు, సీనియర్ జర్నలిస్ట్, రచయిత చిల్లగట్ల శ్రీకాంత్, న్యాయవాది కొప్పుల అనిల్‌కుమార్, యాళ్ల వరప్రసాద్, గుర్రం హరి తదితర ఐకాన్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నవ దంపతులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## సెయింట్ జాన్స్ స్కూల్ లో
# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




బంటుమిల్లి శ్రీ వార్త న్యూస్: డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శనివారం సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గతంలో ఇదే పాఠశాలలో 30 సంవత్సరాలకు పైగా పనిచేసిన ఉపాధ్యాయును జోష్యుల రాజరాజేశ్వరి , శ్రీధరమిల్లి జానకి లక్ష్మీ లను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా వారు 30 సంవత్సరాల క్రితం పరిస్థితులు జ్ఞాపకం చేసుకొని పాఠశాల వ్యవస్థాపకులైన కె.కె మాథ్యూ, రేచల్ మాథ్యూ కృషిని కొనియాడుతూ ప్రస్తుతం నిర్వహిస్తున్న సాబూ జాన్ మరియు ఝాన్సీ కృషిని అభినందించారు. అప్పటి ఉపాధ్యాయులను జ్ఞాపకం చేసుకునిసన్మానించినందుకు సన్మాన గ్రహీతలు కృతజ్ఞతలు యాజమాన్యానికి తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సాబూజన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగాగ విద్యా విషయాలందు మరింత నైపుణ్యం కలిగి బోధించాలని విజ్ఞప్తి చేశారు. మరియు రాధాకృష్ణన్ జీవితంలోని ముఖ్య ఘట్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందమంతటిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ సాబు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కృషి మరువలేనిది

-... గొర్రెపాటి గోపీచంద్, పి.వి.ఫణి కుమార్



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్: పాఠ్యాంశాలతో పాటు విలువలు బోధిస్తూ, క్రమశిక్షణ నేర్పుతూ విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ఎప్పటికీ మరువలేనిదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి.వి.ఫణి కుమార్ అన్నారు. మచిలీపట్నంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి.వి.ఫణి కుమార్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆగస్టు 15వ తేదీన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ చేత ఉత్తమ అసాధారణ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న రెండుచింతల వెంకటరమణ, కృష్ణాజిల్లా కలెక్టర్ చేత ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న అంబటిపూడి సుబ్రహ్మణ్యం, శివలంక ఉషా కిరణ్ లను టీడీపీ సీనియర్ నేత గొర్రెపాటి గోపీచంద్, పి.వి.ఫణి కుమార్ మరియు బ్రాహ్మణ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ, సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం స్ఫూర్తిదాయకమని, తల్లిదండ్రుల తరువాత స్థానం గురువుదేనని, ప్రతి విజయంలో గురువు పాత్ర కీలకమని అన్నారు. పాఠ్యబోధనతో పాటు నైతిక విలువలు, దేశభక్తి, సేవాభావాన్ని పెంపొందించే బాధ్యత గురువులపై ఉందన్నారు. పి.వి.ఫణి కుమార్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన మహనీయుడు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ అని, ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని, భావి భారత పౌరులను తీర్చిదిద్దుతున్న గురువులకు శుభాకాంక్షలు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు మోపర్తి సుబ్రహ్మణ్యం, పి.ఎస్.ఎస్.ఆర్.శర్మ, నిమ్మగడ్డ శ్రీధర్, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, వడ్లమన్నాటి మారుతి దివాకర్, కాళీపట్నం రఘు, ఎస్.నరేంద్ర కుమార్, మచిలీపట్నం న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి సర్వా లలిత కుమారి, ఎం.ఉమాదేవి, పి.గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

Pulisher,Owner and Editor kureti satish, printed by Teja cards and stationery ground floor 26-25-2durgi vari veedhi,opp Inox theater Gandhi nagar Vijayawada ,Andra Pradesh 520003.PRGS Nembar: APTEL/26/A4813, Editor: kureti satish,cell number:9866640784,H. No:21-651a,near Suvarna Kalyana mandapam,parasupeta machilipatnam Krishna Distric, Andra Pradesh.521001